జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## డీజీపీ, సీఎస్‌పై ఈసీ ఫైర్

- ఎన్నికల అనంతర హింసపై ఆగ్రహం
- అణచివేతలో విఫలమయ్యారని వ్యాఖ్య
- స్వయంగా హాజరు కావాలని ఆదేశం
- ఎన్నికల కోడ్ ఇంకా అమల్లోనే ఉంది

ఢిల్లీ,మహానాడు:

పోలింగ్ అనంతరం ఏపీలో చెలరేగిన హింసను అణచివేయడంలో డీజీపీ, సీఎస్ విఫలమయ్యారని ఎన్నికల సంఘం అభిప్రాయ పడింది. దీనిపై గురువారంలోగా మిగతా.. 2లో







# మతం పిలిచింది

- ఏపీ తెలంగాణలో 'మైనారిటీ సందేశం'
- జగన్‌ను ఓడించాలని ఏపీలో చర్చిలో పిలుపు
- వైసీపీ-కూటమిని ఓడించాలని ఆదేశం
- కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆదేశం
- వైసీపీ క్రైస్తవ ఓట్లకు గండి
- ఏపీలో చర్చిలో పిలుపునివ్వడం ఇదే తొలిసారి
- ఫాదర్లు, పాస్టర్లకు స్పష్టమైన ఆదేశాలు
- కీలకపాత్ర పోషించిన బ్రదర్ అనిల్?
- టీడీపీకి ఓటేయమని పిలుపునిచ్చిన ముస్లిం సంఘాలు
- బాబును కలిసిన జాతీయ ముస్లిం సంఘ నేతలు
- తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు ఓటేయాలన్న చర్చిలు
- మసీదుల్లోనూ కాంగ్రెస్‌కు ఓటేయాలని ఆదేశం
- బీజేపీని ఓడించాలంటూ ముస్లిం సంఘాల పిలుపు
- ఏపీ-తెలంగాణలో చీలిన మైనారిటీ ఓట్లు
- తాజా ఆదేశాలతో నష్టపోయిన బీఆర్ఎస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలుగు రాష్ట్రాల ఓటర్లను మతం పిలిచింది. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేయాలని, ముస్లిం-క్రైస్తవ సంఘాలు రంగంలోకి దిగాయి. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ వంటి హిందూ సంస్థలు, ఎన్డీయే కూటమి కోసం ప్రచారం నిర్వహించగా.. ముస్లిం-క్రైస్తవ సంఘాలు బీజేపీకి వ్యతిరేకంగా, కాంగ్రెస్ కోసం పనిచేశాయి. ఫలితంగా తెలంగాణలో బీఆర్ఎస్-ఆంధ్రాలో వైసీపీ మైనారిటీ ఓటు బ్యాంకు భారీ గండి పడింది.

ఎన్నికల్లో మత సంఘాలు కీలకపాత్ర పోషించాయి. ఏపీలో తొలిసారి క్రైస్తవ సంఘాలు రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. బీజేపీని సమర్ధిస్తున్న వైసీపీ-టీడీపీని ఓడించాలంటూ, జాతీయ స్థాయి క్రైస్తవ సంఘాలు ఏపీలో చర్చిలు వేదికగా ప్రచారం నిర్వహించాయి. అంతర్జాతీయ క్రైస్తవమత ప్రచార ప్రముఖుడు, ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి భర్త బ్రదర్ అనిల్ ఇందులో కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఆయనే కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది.

ఆ ప్రకారంగా దేశంలో మళ్లీ మోదీ అధికారంలోకి వస్తే క్రైస్తవులకు రక్షణ ఉండదంటూ పలువురు క్రైస్తవ ప్రముఖులు, ఆదివారం చర్చిలలో క్రైస్తవులకు పిలుపునిచ్చినట్లు సమాచారం. నిజానికి ఎన్నికలు సంబంధించి, ఎవరికి ఓటు వేయాలన్న ఆదేశం చర్చిలకు ఎప్పుడూ రాదు. ముస్లింలకు మాత్రమే ఇప్పటిదాకా వస్తోంది. అలాంటిది ఏపీలూ తొలిసారి చర్చిల్లో కూడా, కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్న ఆదేశాలు రావడం విశేషం.

ఆ మేరకు వారు రాష్ట్రవ్యాప్తంగా పాస్టర్లు-ఫాదర్లకు బహుమతులు కూడా పంపినట్లు చెబుతున్నారు. కడప లోక్‌సభ పరిధిలోని ప్రతి చర్చిలోనూ, ఈ తరహా పిలుపు నిచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో మతం మారిన దళిత క్రైస్తవుల సంఖ్య ఎక్కువ. వీరంతా గత ఎన్నికల్లో బ్రదర్ అనిల్ ఆదేశాల మేరకు.. జగన్ కోసం తీవ్రంగా కృషి చేసి, ఆయనను అధికారంలోకి తెచ్చిన విషయం బహిరంగమే. అయితే ఈసారి జగన్ బీజేపీకి మద్దతునిస్తున్న కారణంగా, వారంతా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేందుకు క్రైస్తవ సంఘాల పిలుపు కారణమయింది. ఫలితంగా వైసీపీ క్రైస్తవ ఓటు బ్యాంకుకు, భారీ స్థాయిలో చిల్లుపడినట్లయింది.

విచిత్రంగా అదే సమయంలో ముస్లిం సంఘాలు మాత్రం, టీడీపీకి మద్దతు ప్రకటించడం చ ర్చనీయాంశ మయింది. గత ఎన్నికల్లో వైసీపీకి దన్నుగా నిలిచిన ముస్లిం వర్గం ఈసారి, టీడీపీకి ఓటు వేయాలని నిర్ణయించు కోవడానికి ముస్లిం సంఘాల మిగతా.. 7లో



## దేశంలోనే ఏపీలో అత్యధిక పోలింగ్

- రికార్డు స్థాయిలో 81.86 శాతం నమోదు
- గత ఎన్నికల కంటే 2.09 శాతం ఎక్కువ
- దర్శిలో అత్యధికం 90.91 శాతం
- తిరుపతిలో అత్యల్పం 63.32 శాతం
- ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో జరిగిన ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా పూర్తి వివరాలు వెల్లడిరచారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా మిగతా.. 2లో

## గవర్నర్‌కు కూటమి నేతల ఫిర్యాదు

- పోలీసులు వైసీపీతో కుమ్మక్కయ్యారు
- శాంతిభద్రతలను పునరుద్ధరించాలి
- అల్లర్లకు కారకులపై చర్యలకు ఆదేశించండి



అమరావతి, మహానాడు:

రెండు రోజులుగా రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న దాడులు దౌర్జన్యాలు అరాచకాలపై గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు బుధవారం కూటమి నేతలు ఫిర్యాదు చేశారు. వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నశించిపోయిన శాంతి భద్రతలను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అనంతరం విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బోండా ఉమా మహేశ్వరరావు, దేవినేని ఉమా మహేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్, టీడీపీ ఎమ్మెల్సీ జంగా మిగతా.. 2లో



## ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కృషి అనన్య సామాన్యం

- సప్తసముద్రాలు దాటొచ్చి పోలింగ్‌లో పాల్గొన్న వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎన్ఆర్ఐ టీడీపీ నేతలకు చంద్రబాబు కితాబు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమం
- జూమ్ కాల్ ద్వారా పాల్గొని ఎన్ఆర్ఐల సేవలను కొనియాడిన టీడీపీ అధినేత చంద్రబాబు

మంగళగిరి,మహానాడు:

ఏపీలో మే 13వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రవాసాంధ్రులు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యంకావడం అనన్యసామాన్యమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మేము సైతం అంటూ వివిధ దేశాల్లో స్థిరపడ్డ ఎన్ఆర్ఐలు ఏపీకి చేరుకుని దాదాపు నెల రోజులుగా ఎన్డీయే కూటమి గెలుపు కోసం పనిచేయడం అద్వితీయమని, వారి సేవలు మరవలేనివని కొనియాడారు.

మంగళవారం సాయంత్రం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవి, మిగతా.. 2లో



## తెలంగాణలో నిర్ణయాత్మక శక్తిగా బీజేపీ

- ఆ పార్టీల దుష్ప్రచారం ఫలించలేదు
- జూన్ 4న షాకింగ్ ఫలితాలు రాబోతున్నాయి
- హామీల అమలుపై రేవంత్ దృష్టిసారించాలి
- ఏపీలో ఎన్డీఏ విజయం ఖాయం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఢిల్లీ,మహానాడు:

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీకి బ్రహ్మాండమైన ఫలితాలు రాబోతున్నాయి. ఎన్నికలు జరిగిన తీరు, మాకు అందుతున్న సమాచారం ప్రకారం కమల మిగతా.. 2లో

## పునర్విభజన పెండింగ్ అంశాలపై రేవంత్ దృష్టి

- అస్తులు, అప్పుల పంపిణీపై నివేదికకు ఆదేశం
- 18న కేబినెట్ మీటింగ్‌లో చర్చించాలని నిర్ణయం

హైదరాబాద్, మహానాడు:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2వ తేదీ నాటికి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలు ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండిరగ్ అంశాలపై నివేదిక తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్ సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల మిగతా.. 2లో

## విస్తారక్‌ల సేవలు అభినందనీయం

- పార్టీ బలోపేతంలో వారి పాత్ర కీలకం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ:

కార్యకర్తల ఆధారిత పార్టీ బీజేపీ మాత్రమేనని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పార్టీ బలోపేతంలో విస్తారక్‌ల పాత్ర మిగతా.. 2లో



జనం గుండె చప్పుడు
మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, మే 2024

## పునర్విభజన పెండింగ్
# అంశాలపై రేవంత్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి..)

వంటి అంశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయో జనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**హైదరాబాద్ ఇక తెలంగాణకే...**

పదేళ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేళ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్‌హౌస్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీ నంలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండిర గ్‌లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు.

**18న కేబినెట్ సమావేశం**

ఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండిరగ్‌లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి కేంద్రీకరించారు.

బుధవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# గవర్నర్‌కు కూటమి నేతల ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి..)

కృష్ణమూర్తి, జనసేన నేత చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు.

**పోలీసులు చోద్యం చూశారు**

వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నశించిన శాంతి భద్రతలు, మాపై జరిగిన అరాచకత్వాన్ని గవర్నర్‌కు వివరించాం. పోలీసులు, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరు గురించి చెప్పాం. మాచర్ల, తాడిపత్రి, చంద్రగిరి, పూతలపట్టు, నరసరావుపేట ఇలా అనేక చోట్ల పోలీసులు వైకాపాతో మిలాఖత్ అయ్యారు. వీటిపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సమ



ర్పించాం. పిన్నెల్లి సోదరులు చేసిన అరాచకం సినిమాలను తలపించేలా ఉన్నాయి. చంద్రగిరిలో పులివర్తి నానిని కొట్టి చంపడానికి ప్రయత్నించారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించాడు. వీటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని గవర్నర్ హామీ ఇచ్చారు. అధికార పార్టీతో ఎవరు లాలూచీ పడ్డారో, చేతులు కలిపారో ఆ పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.

**ఓటమి భయంతో వైసీపీ దాడులు**

లంకా దినకర్ మాట్లాడుతూ అత్యధిక పోలింగ్ చూసి జగన్మోహన్ రెడ్డి హింసను ప్రేరేపించారు. పోలింగ్ శాతాన్ని తగ్గించడానికి ప్రయత్నించారు. ప్రజలు ఈ రాక్షస పరిపాలనకు చరమగీతం పాడాలని నిర్ణయించుకున్నారు. 82 శాతం ప్రజలు ఓటుహక్కు వినియోగించుకోవడం సంతోషదాయకం. కూటమి గెలవబోతోంది. తిరుపతి, దర్శి, తాడిపత్రి ఘటనలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. సానుకూలంగా స్పందించారు. ప్రభు త్వ చీఫ్ సెక్రటరీకి, డీజీపీకి సమన్లు వచ్చాయి. గవర్నర్ కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారులకు ఇవ్వాల్సిన 14,200 కోట్లు కాంట్రాక్టుకు దోచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

**పోలీసుల హింసను ప్రేరేపించారు**

చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ఎక్కడపడితే అక్కడ అల్లర్లు సృష్టించింది. ఎన్నికలు సజావుగా జరగకుండా చూడడానికి అనేక ప్రయత్నాలు చేసి ఫెయిలయ్యారు. రకరకాల హింసలకు ప్రేరేపించారు. వీటన్నింటిని కూటమి తరపున గవ ర్నర్‌కు విన్నవించాం. తప్పనిసరిగా చర్యలు తీసుకుం టామ న్నారు. పేదలకు అందాల్సిన డబ్బు 14వ తేదీన అందించాలని ఎన్నికల కమిషన్ చెప్పింది. అయితే ఇంతవరకు చర్యలు లేవు. ఆ డబ్బు వెంటనే ప్రజలకు అందేలా చూడాలని కోరాం.

**వైసీపీ అరాచకాలపై ఈసీ చర్యలు తీసుకోవాలి**

బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పవిత్ర స్థలమైన తిరుపతి, చంద్రగిరిలో ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి అరాచకాలు, పులవర్తి నానిపై జరిగిన హత్యా ప్రయత్నం, తాడిపత్రిలో పెద్దారెడ్డి అరాచకాలు, నరసరావుపేటలో దుర్మా ర్గాలు, మాచర్లలో మహిళపై దాడి, దర్శిలో శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులపై దాడులు జరిగాయి. వీటిని గవర్నర్ దృష్టికి తెచ్చాం. చీఫ్ సెక్రటరీని, డీజీపీని ఢల్లీలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పిలవడం జరిగింది. దీనిపై స్పష్టంగా అన్ని చర్యలు తీసుకుంటామని గవర్నర్ తెలిపారు.

**నిరాశ నిస్పృహల వల్లే వైసీపీ దాడులు**

దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పూర్తిగా ఎన్నికల నిర్వహణలో వైఫల్యం చెందారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం కూడా శాంతిభద్రతలు లోపించాయి. పలనాడు జిల్లాలో హింసాత్మకమైన సంఘటనలు జరిగాయి. తాడిపత్రి స్ట్రాంగ్ రూమ్ పక్కనే పులివర్తి నానిపై దాడి జరిగింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగానే జగన్ చేయించారు. వీటిపై గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. చర్యలు తీసుకుంటామని గవర్న ర్ హామీ ఇచ్చారు. చీఫ్ ఎన్నికల కమిషన్ నుంచి డీజీపీ, చీఫ్ సెక్రటరీలకు సమన్లు వచ్చాయి.

**పల్నాడులో అరాచకాలు**

జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పలనాడు ప్రాంతంలో వైసీపీ అభ్యర్థులు, పార్లమెంటు పోటీ చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నికల ముందు నుంచే గ్రామాల్లోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారు. వారు ఓట్లు అడిగే పరిస్థితి లేదని గ్రహించి ప్రజల్ని రెచ్చగొట్టడం మొదలు పెట్టారు. పలనాడు ప్రాంతం ప్రశాంత మైన వాతావరణం. నిప్పు రాజేసి అరాచకాలు సృష్టించారు. ఇప్పటికైనా కక్షలు కార్పణ్యాలను నివారించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో నిర్ణయాత్మక శక్తిగా బీజేపీ

(మొదటిపేజీ తరువాయి..)

వికాసం ఖాయం. అందరినీ ఆశ్చర్యపరిచేలా ఫలితాలు ఉండబోతున్నాయి. ముఖ్యమంత్రి మాపై దుష్ప్రచారం చేసినా ప్రజలు మమ్మల్ని విశ్వసించారు. తెలంగాణలో ఎవరు గెలిచినా.. మేమే కీలకం అన్నట్లు మజ్లిస్ వ్యవహరించిన తీరు కూడా బీజేపీకి అనుకూలంగా మారింది. రాజ్యాంగం మార్చ డం, రిజర్వేషన్లు అనే అంశాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ దుష్ప్రచారం చూసి ప్రజలు నవ్వు కున్నారు. రిజర్వేషన్లు ఎత్తేసే శక్తి ఎవరికీ లేదు. అంబేద్కర్ అనుకున్నా ఇవాళ దేశం నుంచి రిజర్వేషన్లు తొలగించలేరని మోదీ చెప్పారు. రిజర్వేషన్ల పరిధిలోకి వచ్చే వర్గాలన్నీ ముందుండి బీజేపీకి ఓటేశాయనేది అర్థమైంది. తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం కనబడు తోంది. డబుల్ డిజిట్ సీట్లు సాధిస్తాం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ సరైన ప్రత్యామ్నా యంగా అవతరించ బోతోంది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అస్తిత్వం కోల్పోనుంది. తెలంగాణలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ భవిష్యత్తు గురించి ఆలోచించకుండా అనవసర ఖర్చులు చాలా చేశాయి. మోదీపై రేవంత్ వ్యక్తిగతంగా విమర్శించారు. దీనికి ప్రజలు సరైన సమాధానం ఇచ్చారు. జూన్ 4న మీరంతా చూడబోతున్నారు. నీచ రాజకీయాలపై కాకుండా హామీల అమలు పై, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలని రేవంత్‌కు హితవుపలికారు.

**హామీల అమలుపై సమీక్ష జరగాలి**

హామీల అమలుకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా చేయబోతున్నారో రేవంత్ చెప్పాలి. దళితబంధు, కల్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాల అమలు ఎలా జరిగింది. వాటిపై సమీక్ష జరగాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ వివరాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ కొత్త హామీలిచ్చిపోయాడు. పాత హామీల గురించి మాట్లాడటం మరిచి పోయాడు. రానున్న రోజుల్లో ప్రత్యేక కార్యాచరణతో ముందు కెళ్తాం. పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గింది. ఓటరు లిస్టును సంస్కరించాల్సిన అవసరం ఉంది. జిల్లా ఎన్నికల అధికారులకు పదే పదే విజ్ఞప్తి చేశాం.

**ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం జరగాలి**

రెండ్రోజుల ముందు 20 వేలు, 30 వేల ఓట్లను తొలగించారు. వారం రోజుల ముందు ఓటరు స్లిప్పులు పంపిన ఓటర్లను కూడా తీసేశారు. కావాలనే బీజేపీ ఓట్లను తొలగించా రు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నాం. ఎన్నికల ఓటరు కార్డును, ఆధార్‌తో సీడిరగ్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై అత్యున్నతస్థాయి సమీక్ష జరగాలి. రిగ్గింగ్ జరిగిన బూతుల వివరాలు సేకరిస్తున్నాం. అక్కడ రీ పోలింగ్‌కు డిమాండ్ చేస్తున్నాం. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు మీకే అనే విషయం అసెంబ్లీ ఎన్నికల ప్రచా రంలో ప్రజలు మాకు చెప్పారు. ఆ మాటకు కట్టుబడి బీజేపీకి ఓటేసినట్లు మా సమీక్షలో వెల్లడైంది. ఏపీలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ఖాయం. దేశవ్యాప్తంగా 400 సీట్లు గెలవడం తథ్యమని స్పష్టం చేశారు.

# డీజీపీ, సీఎస్‌పై ఈసీ ఫైర్

(మొదటిపేజీ తరువాయి..)

స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలని ఈసీ సమన్లు పంపింది. పల్నాడు జిల్లా, తాడిపత్రి, తిరుపతి తదితర ప్రాంతాల్లో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు విచక్షణారహితంగా దాడులుచేసి గాయపరుస్తున్న వైనాన్ని ఈసీ తీవ్రంగా పరిగణించింది. అల్లర్లను అణచివేయటంలో డీజీపీ,సీఎస్ విఫలమయ్యారని అభిప్రాయపడింది.

గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరవ్వాలని కోరింది.

పోలింగ్ అనంతరం హింసను నియంత్రించడంలో విఫల మవడానికి కారణాలు, దాడులను ముందుగా ఊహించక పోవడానికి కారకులు ఎవరనేది వివరించాలని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న హింసకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారనేది వివరిం చాలని కోరింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఇంకా అమల్లోనే ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఎన్నికల సంఘం ఆదేశించింది.

# దేశంలోనే ఏపీలో అత్యధిక పోలింగ్

(మొదటిపేజీ తరువాయి..)

81.86 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందని తెలిపారు. 2014లో 78.41, 2019లో 79.77 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు.

అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91 శాతం పోలింగ్, అత్యల్పంగా తిరుపతి అసెంబ్లీలో 63.32 శాతం పోలింగ్, అత్యధికంగా ఒంగోలు లోక్‌సభకు 87.06 శాతం, అత్యల్పంగా విశాఖ లోక్‌సభకు 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు. 3500 పోలింగ్ కేంద్రాల్లో సాయం త్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగిందని, ఆఖరి పోలింగ్ కేంద్రంలో అర్ధరాత్రి 2 గంటలకు పోలింగ్ పూర్తయిందని తెలిపారు. కొన్నిచోట్ల వర్షం వల్ల కూడా పోలింగ్ ఆలస్యమైందని పేర్కొన్నారు.



## ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కృషి
# అనన్య సామాన్యం

(మొదటిపేజీ తరువాయి..)

గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమంలో అధినేత చంద్రబాబునాయుడు జూమ్‌కాల్ ద్వారా పాల్గొని ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా... ఆయనతో సెల్ఫీలు దిగెందుకు పలువురు ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపించారు.

వెంకట్ కోడూరి, మాలేపాటి సురేష్ తదితరులు ఎన్నికల వేళ తాము నిర్వహించిన విధులు, పోలింగ్ సరళిని చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ... ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు.. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజా స్వామ్యం బలోపేతమవుతుందని, అలా ఏపీలో ప్రజా స్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం దేశవిదేశాల్లోని ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం అభినందనీయమన్నారు.

టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి ఎన్ఆర్ఐల సమస్యల కోసం పనిచేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్ఆర్ఐల సంక్షేమంపై దృష్టిపెట్టకపోవడంతో వారిద్వారా రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు రాకుండా ఆగిపోయాయని, గల్ఫ్ దేశాల్లోని ఎన్ఆర్ఐలు ప్రమాదం బారినపడితే రూ.లక్ష, ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు, అక్కడ వారికి ఏదైనా న్యాయ సమస్యలు తలెత్తితే రూ.50 వేల వరకు అందేలా నాడు టీడీపీ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చంద్రబాబు గుర్తు చేశారు.

ఏపీఎన్ఆర్టీ విభాగం కింద టీడీపీ హయాంలో ఇమ్మిగ్రేషన్, ఇతర సమస్యలతో ఇబ్బంది పడేవారిని స్వదేశాలకు తరలించడంతోపాటు దుబాయ్ తదితర గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం కోసం తమ ప్రభుత్వం రెండు శిక్షణ కేంద్రాలు నిర్వహిం చిందన్నారు. మన రాష్ట్రం నుంచి ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే వారికి మంచి వేతనం లభించేలా, వారికి శిక్షణ అందించేలా సదరు కేంద్రాలను నడపడం జరిగిందన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఎన్ఆర్ఐల కోసం చేపట్టిన కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం కృషి చేస్తామని, నేరుగా తనను కలిసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఏపీ భవిష్యత్తు కోసమే తాము కుటుంబ సభ్యులతో సహా స్వచ్ఛందంగా ఏపీకి తరలివచ్చి ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నామని, స్వయంగా ఓటు వేయడం సంతోషంగా



ఉందని పలువురు ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తనే రాష్ట్రాభివృద్ధి జరుగ ుతుందని, కూటమి గెలుపు ఏపీకి మలుపు కాబోతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యనిర్వహక కార్యదర్శి పి.అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్, గన్నవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, పెనమలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోడె ప్రసాద్, గుంటూరు మిర్చియార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ మహిళా చైరపర్సన్ నన్నపనేని రాజకుమారి, అమెరికా ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరామ్, అరవింద్ వేమూరు, చప్పిడి రాజశేఖర్ లతో పాటు సుమారు 500 మంది ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంగళగిరి వీవర్స్ సొసైటీ బలోపేతం చేసేందుకు వారి అమ్మకాలను ప్రోత్సహించేలా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పనిచేసే హౌస్ కీపింగ్, ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ సిబ్బందికి రూ. 2 వేలు విలువ చేసే గిఫ్ట్ చెక్స్ ను ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు అందజేశారు.

# విస్తారక్‌ల సేవలు అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రశంసనీయమని కొనియాడారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విస్తారక్‌ల పని సమీక్షకు పురందేశ్వరి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎన్నికల పని యోజనలో విస్తారక్‌లు పార్టీకి అందిం చిన సేవలు మరువలేనివని వ్యక్తిగతంగా అభినందిం చారు. సమావేశంలో విస్తారక్ రాష్ట్ర ప్రముఖ్ ఉన్ని కృష్ణన్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, మే 2024



# మోదీ స్టైలే వేరు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఏ పని చేసినా దాని వెనక బలమైన కారణం ఉంటుంది. మోదీ వేసుకునే డ్రెస్ దగ్గరి నుంచి ఆయన పలకరించే వ్యక్తులు, వాకింగ్ స్టైల్ అన్నీ.. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇక కొన్ని ముఖ్యమైన సందర్భాల్లో ఆయన చేసే పనులు ఎంతో ఆలోచింపజేసేలా ఉంటాయి.

ఈ క్రమంలోనే మంగళవారం వారణాసి నియోజక వర్గానికి ముచ్చటగా మూడోసారి నామినేషన్ దాఖలు చేశారు. ఇక నరేంద్ర మోదీని ఎన్నుకున్న నలుగురు వ్యక్తులను కూడా ప్రతిపాదించేందుకు తెరవెనుక పెద్ద తతంగమే నడిచింది. అయితే నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమంలో ఒక సాధువు అందరి దృష్టినీ ఆకర్షించారు. ఆయనే పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్.

నామినేషన్‌లో మోదీ పక్కనే ఉన్న సాధువు ఎవరు.. యోగిని కాదని కూర్చోబెట్టుకున్న ప్రధాని

ఈ క్రమంలోనే నరేంద్ర మోదీని నలుగురు వ్యక్తులు ప్రతిపాదించారు. అందులో ఒకరు ఆయన వెంట నామినేషన్ కార్యక్రమానికి కూడా వెళ్లారు. పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్, బైజ్‌నాథ్ పటేల్, లాల్‌చంద్ కుశ్వాహ, సంజయ్ సోంకర్‌లు నరేంద్ర మోదీని ప్రతిపాదించిన వారిలో ఉన్నారు. ఇందులో విశేషం ఏంటంటే ఈ నలుగురు 3 వేర్వేరు కులాలకు చెందిన వారు కావడం.

పండిట్ గణేశ్వర్ శాస్త్రి బ్రాహ్మణ వర్గానికి చెందిన వారు కాగా.. బైజ్‌నాథ్ పటేల్, లాల్‌చంద్ కుశ్వాహ ఓబీసీ వర్గానికి చెందిన వారు. ఇక సంజయ్ సోంకర్ ఎస్సీ వర్గానికి చెందిన వారు. అయితే ఈ పేర్లను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ చర్చించి ఖరారు చేశారు.

### ఎవరీ పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్?

జనవరి 22 వ తేదీన అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం జరిగిన సమయంలో పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్.. పేరు వార్తల్లో నిలిచింది. అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయడానికి ముహూర్తం పెట్టింది ఈ పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్.

ఆయన పూర్వీకుల గ్రామం తమిళనాడుకు చెందినవారు తంజావూరులోని తిరువిసనల్లూర్. ఇక 66 ఏళ్ల పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్.. జ్యోతిష్య శాస్త్రం, భారతీయ వేదాలను అవపోసన పట్టిన ప్రముఖ పండితుడిగా పేరు గాంచారు. పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్ కుటుంబం ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య సంస్కృతికి నిలయంగా మారింది.

పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్ తాత రామ్‌చంద్ర శాస్త్రి.. కృష్ణ యజుర్వేద సంప్రదాయానికి చెందినవారు. రామేశ్వరం లోని రామసేతు వద్ద ఉన్న ఇసుకను తీసుకుని రామ్‌చంద్ర శాస్త్రి.. కాలినడకన 19వ శతాబ్దంలోనే ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారని.. ఆ ఇసుకతో ప్రయాగ్‌రాజ్‌లోని గంగానదిలో శివలింగాన్ని తయారు చేసి.. కాశీకి వచ్చినట్లు పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్ పేర్కొన్నారు. అప్పుడు కాశీలో ఉన్న పండితులు.. రామ్‌చంద్ర శాస్త్రిని అక్కడ స్థిరపడేందుకు అంగీకరించడానికి ముందు దాదాపు 35 రోజుల పాటు అతని జ్ఞానాన్ని పరిశీలించినట్లు చెప్పారు.

ఇక పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్ తండ్రి లక్ష్మణ్ శాస్త్రి.. 1921లో కాశీ నరేష్ మహారాజ ప్రభు నారాయణ్ సింగ్‌తోపాటు దేశంలోని చాలా మంది దాతల సహకారంతో శ్రీ వల్లభరామ్ శాలిగ్రామ్ సంఘ్‌వేద్ విద్యాలయ అనే వైదిక సంస్థను ప్రారంభించారు. జ్యోతిష్య పండితులు అయిన పండిట్ గణేశ్వర్ శాస్త్రి ద్రావిడ్.. తండ్రి స్థాపించిన సంఘ్‌వేద్ విద్యాలయ ప్రధాన పూజారిగా ఉన్నారు. ఆయనే అయోధ్య రామాలయ శంకుస్థాపనకు, ప్రాణప్రతిష్ఠకు ముహూర్తాన్ని నిర్ణయించారు.

- మల్లిన రాధాకృష్ణ

# ఏవీ సుబ్బారెడ్డిపై కేసు

**నంద్యాల:**

మాజీ మంత్రి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ బాడీగార్డ్‌పై దాడి చేసిన ఘటనలో పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఏవీ సుబ్బారెడ్డితో పాటు మరో ఐదుగురిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

గత రాత్రి నిఖిల్ తన స్నేహితులతో కలిసి అఖిలప్రియ ఇంటి ముందు ఉన్న సమయంలో దుండగుల కారు వేగంగా వచ్చి నిఖిల్‌ను ఢీకొట్టింది. ఆపై కింద పడిన నిఖిల్‌ను కారులో వచ్చిన దుండగులు రాడ్‌లతో దాడికి యత్నించారు. దీంతో నిఖిల్ తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి వెళ్లిపోయాడు. అక్కడున్నవారు గట్టిగా కేకలు వేయడంతో దుండగులు కారులో పారిపోయారు.

ఈ ఘటనలో నిఖిల్ తలకు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అఖిలప్రియ వెంటనే బయటకు వచ్చి దాడిపై ఆరా తీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి సీసీ పుటేజ్‌ను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# ఎన్నికలైపోయినాక దేశమంతా ఎలాగుంటుంది?

దగాపడిన ఆడ కూతురులాగా ఉంటుంది.
దొంగ నవ్వుల బ్రోకర్ని నమ్మేసి అమాయకంగా
రైలెక్కిపోయిన పల్లెటూరి పిచ్చిపిల్లలా ఉంటుంది.
ఎన్నికలు పూర్తి అయిపోయిన తర్వాత దేశం ఎలాగుంటుంది?
చిరిగిపోయిన ప్రచార పత్రాల గుట్టలాగుంటుంది.
ఎన్నికల్కెపోయినాక ఏమౌతుంది?
మనకు భోజనం లేదని గుర్తుకొస్తుంది.
మన ఇంట పుట్టిన దోమైనా, పరాయింట పుట్టిన జలగైనా
మన రక్తం పీల్చే బతుకుతాయని స్పష్టపడుతుంది.
మనకి ఉపాధి లేదని, దిక్కూ, దివాణం లేదని,
తెరువూ, తీరు లేదని మళ్లీ గుర్తుకొస్తుంది.
తెలిసి తెలసీ అయిదేళ్లకోసారి జీవితాంతం
మోసపోవడం గూర్చి ఏడుపొస్తుంది.
మన మీద మనకి కొంచెం అసహ్యం వేస్తుంది.
మన బుద్ధి గడ్డి తింటుందని తెలిసి సిగ్గేస్తుంది.
ఎన్నికల పతాకాలు విప్పేసిన తర్వాత,
గుడారాలు పీకేసిన తర్వాత,
పట్టాభిషేకం మహోత్సవం ముగిసిన తర్వాత
తుపాకీ ఇంకా మనకేసే గురిపెట్టి ఉందని తెలుస్తుంది.
మన ఓటే మనల్ని కాటేసిందని తెలుస్తుంది.

-కేఎన్‌వై పతంజలి

# సజ్జల మాటల్లో ఓటమి భయం

- కుట్రలకు కేరాఫ్ తాడేపల్లి ప్యాలెస్
- పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర

**పొన్నూరు, మహానాడు:**

ఓడిపోతున్నామనే భయం, నిరాశ, నిస్పృహ సజ్జల రామకృష్ణారెడ్డి మాటల్లో కనబడిరదని పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యానించారు. దాడులు చేసేది మీరే.. చేయించేది మీరే..ప్రేరేపించేది మీరే. కానీ, నిందలు మాత్రం ప్రతిపక్షాల మీద మోపు తుంటారు. కుట్రలు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్ అయితే దానికి బ్రాండ్ అంబాసిడర్ సజ్జల రామకృష్ణారెడ్డి అని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక దాడులు మొదలుపెట్టారు. ఈవీఎంలను పగులకొట్టి హింసను ప్రేరేపించా రు. అందుకు కొమ్ము కాసింది బులుగు ఖాకీలే. ఇన్ని దౌర్జన్యాలు చేసి ఆ నిందను ఈసీ పై మోపటమా? ఏమైనా అర్థం ఉందా సజ్జల రామకృష్ణారెడ్డి? నీ కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. మీ భవిష్యత్తును మే 13నే ప్రజలు రాసేశారు. జగన్ రెడ్డి లండన్‌కు పారిపోతున్నాడు. మరి సజ్జలరెడ్డి ఎక్కడికి



పారిపోతున్నాడు అనేదే ప్రజల సందేహం. ఇందుకు సమాధానం నీ దగ్గర ఉంటే మరోసారి ప్రెస్‌మీట్ పెట్టు. జూన్ 4 తర్వాత వైసీపీ గూండాలు ఇక మాయమవడం ఖాయమని స్పష్టం చేశారు.

# చంద్రబాబు ఆలోచన సూపర్

- కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ప్రత్యేక కమిటీ
- చైర్మన్‌గా నారా లోకేష్

**అమరావతి, మహానాడు:**

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ కోసం కష్టపడుతూ అండగా ఉంటున్న కార్యకర్తల కోసం ఆయన ప్రత్యేకంగా కమిటీ వేశారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కమిటీ ఉద్దేశం. కమిటీ ,చైర్మన్‌గా నారా లోకేష్, సభ్యులుగా జూలకంటి బ్రహారెడ్డి, పెమ్మసాని చంద్రశేఖర్, యరపతినేని శ్రీనివాసరావు, జె.సి.ప్రభాకర్ రెడ్డి, నక్కా ఆనందబాబు, అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని ప్రభాకర్, ఎం.ఎస్.రాజు నియమించారు.



# యూకే పార్లమెంట్ బరిలో తెలుగుబిడ్డ

- లేబర్ పార్టీ అభ్యర్థిగా ఉదయ్ నాగరాజు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా శనిగరం స్వగ్రామం

**హైదరాబాద్, మహానాడు:**

బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలుగుబిడ్డ ఎంపిక య్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరకు చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థిగా ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ బౌండరీ కమిషన్ సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెం ట్ నియోజకవర్గం. ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలక్టోరల్ కాల్కులస్ ప్రకారం నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలవ బోతుందన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్‌లోనూ ఎన్నికల హడావిడి మొదల్కెంది. భారతదేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ –పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమా దం పొంచిఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది.

### మధ్యతరగతి కుటుంబంలో జన్మించి..

కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ఉదయ్ నాగరాజు జన్మించారు. నాగరాజు హనుమంతరావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం ఉన్న ఉదయ్ అంచలంచలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, బావితరా లపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనే థింక్ ట్యాంక్‌ను నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్‌కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా ఒక దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచా రంతో సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు.

### లేబర్ పార్టీ వైపే అవకాశాలు

దాదాపు అన్ని సర్వే సంస్థల ప్రకారం ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించి పభ్రుత్వం నెలకొల్ప నుంది. తెలుగు రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా ఈ సర్వేల ఆధారంగా కన్సర్వేటివ్ పార్టీ కనీవిని ఎరుగని రీతిలో ఓడిపోయి లేబర్ పార్టీ గెలుస్తుందని విశ్లేషిం చారు. గత కొన్ని ఎన్నికల్లోనూ లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నా




రు. ఈ నెలలో జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో తెలుగు ముద్దుబిడ్డ ఉదయ్ నాగరాజు కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుంది.

# స్ట్రాంగ్‌రూమ్ సమీపంలో కోడ్ ఉల్లంఘన

- సీఎం భద్రతా సిబ్బంది, వైసీపీ నేతల పార్టీ
- ఎన్నికల ప్రధానాధికారికి చంద్రబాబు ఫిర్యాదు
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి

**గుంటూరు, మహానాడుఫ**

గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఈవీఎంలు భద్రపరిచిన ఆచార్య నాగార్జున యూనివ ర్సిటీ స్ట్రాంగ్ రూమ్ సమీపంలో సీఎం సెక్యూరిటీ ఎస్ఎస్‌జీ సిబ్బంది, వైసీపీ నాయకులు ఈసీ నిబంధనలకు విరుద్ధంగా పార్టీ చేసుకోవడమే కాకుండా సిద్ధం సభల డీజే పాటలతో హల్‌చల్ చేశారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు




శిష్యుడు, సీఎం సెక్యూరిటీ ఇన్‌చార్జ్ అట్టాడ బాబ్జి, అడ్మిన్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ జరిగినట్లు సమాచారం. ఈసీ నిబంధనలకు విరుద్ధంగా ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ సమీపం లో పార్టీ చేసుకోవడంపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈవీఎం స్ట్రాంగ్ రూముల దగ్గర భద్రత పెంచాలని కోరుతున్నారు. ఓటమి భయంతో వైసీపీ కుట్రలకు పాల్పడే అవకాశం ఉందని అంటున్నారు.

### సీఈవోకు చంద్రబాబు ఫిర్యాదు

నాగార్జున యూనివర్సిటీ స్ట్రాంగ్ రూమ్ దగ్గర ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పార్టీ చేసుకున్న సీఎం సెక్యూరిటీ సిబ్బంది, వైసీపీ నేతలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు టీడీపీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియ మావళికి విరుద్ధంగా సిద్ధం పోస్టర్‌తో అధికార పార్టీ డీజే పాటలతో పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో




450 మందికి పైగా పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ పార్టీ నిర్వహించిన సీఎం సెక్యూరిటీ గ్రూప్ ఎస్పీ అత్తాడ బాబ్జిపై కఠిన చర్యలు తీసు కోవాలి. స్ట్రాంగ్ రూమ్ దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, మే 2024



## కొన్ని దేశాలలో ఓటు విలువ




బెల్జియంలో వరుసగా నాలుగుసార్లు ఓటేయకపోతే.. పదేళ్ల వరకు ఓటు హక్కుండదు.

మొదటిసారి వేయకపోతే రూ.4 వేలు, రెండోసారికి రూ.10వేలు జరిమానా వేస్తారు.

ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కోల్పోతారు. దీంతో 96 శాతం ఓటింగ్ నమోదవుతుంది.

ఆస్ట్రేలియాలోనూ జరిమానా విధానాన్ని అనుసరిస్తు న్నారు. ఓటు వేయకపోతే వారం రోజుల్లో జరిమానా చెల్లించాలనే నిబంధన ఉంది. దీంతో ఇక్కడ 98 శాతం పోలింగ్ నమోదవుతోంది.

సింగపూర్‌లో ఓటు వేయకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తీసేస్తారు. కారణాలను పూర్తి ఆధారాలతో, పెద్దల సంతకంతో అందిస్తేనే ఓటుహక్కు పునరుద్ధరిస్తారు. దీంతో 92 శాతం నమోదవుతుంది.

గ్రీస్‌లో ఓటు వేయని వారికి డ్రైవింగ్ లైసెన్స్,పాస్‌పోర్టు ఇవ్వరు. బలమైన కారణాలు చూపితే తప్ప వాటిని పునరుద్ధరించరు. ఇతర సౌకర్యాలపైనా ఆంక్షలు విధిస్తారు. ఇక్కడ 94శాతం ఓటింగ్ నమోదవుతుంది.

- జన విజ్ఞాన వేదిక



## జగన్‌రెడ్డి మాఫియా డాన్‌లకు
# సినిమా చూపిస్తాం

- టీడీపీ నేతలు, సానుభూతిపరులపై దాడులు దుర్మార్గం
- ప్రజలంతా గూండారాజ్ పాలనకు అంతం పలికారు
- వైసీపీ నేతల ఫ్రస్టేషన్‌తో టీడీపీ శ్రేణులపై దాడులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, మహానాడు:**
జగన్‌రెడ్డి గూండా రాజ్ పాలన మాకొద్దని ప్రజలంతా స్పష్టమైన తీర్పు ఇచ్చారు. జూన్ 4న వచ్చే ఫలితాల్లో కనీసం డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదన్న భయం, ఫ్రస్టేషన్ లో వైసీపీ నాయకులు గంజాయి బ్యాచ్‌తో రాష్ట్రమంతా పెట్రేగిపోతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరి జాతీయ కార్యాలయం లో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పల్నాడులో పిన్నెల్లి సోదరుల అరాచకాలకు ఏకంగా 144 సెక్షన్ విధించాల్సిన దుస్థితి ఏర్పడిరది. భారీగా పోలీసులను మోహరించి పిన్నెల్లి రౌడీల నుంచి ప్రజలను కాపాడుకోవాల్సి వస్తోందని మండిపడ్డారు. వందలాది మంది రౌడీలు రాళ్లు, రాడ్లు, కత్తులు పట్టుకుని వీరంగం సృష్టిస్తున్నారంటే రాష్ట్రంలో ఏం జరుగుతోంది. జగన్ రెడ్డి అరాచకానికి ఇంకెం త మంది పేదలను బలితీసుకుంటారు? అని ప్రశ్నించారు.

మరోవైపు ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రి య అనుచరులపై వైసీపీ నేతలు రాడ్లతో దాడికి పాల్పడ్డారు. అనంత పురంలో జేసీ దివాకర్ రెడ్డి ఇంట్లోకి పోలీసులు చొరబడి కార్యకర్తలు, నాయకులపై దాడి చేశారు. ఇంట్లోని పనిమనుషులను కూడా ఎత్తుకెళ్లడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి గూండాల చేతుల్లో పోలీసులు సైతం కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు తావులేదనే కనీస విజ్ఞత మరిచి వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు. ప్రతి ఒక్క ఘటనకు వడ్డీతో సహా మూల్యం చెల్లించి తీరుతామని హెచ్చరించారు. జగన్ రెడ్డి మాఫియా డాన్‌లకు, రౌడీషీటర్లకు ఫుల్ క్లారిటీతో 70 ఎంఎం సినిమా త్రీడీలో చూపించి తీరుతామని స్పష్టం చేశారు.



# చిరస్మరణీయుడు సర్ ఆర్థర్ కాటన్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- దవళేశ్వరం బ్యారేజ్ దగ్గర నివాళి

**రాజమండ్రి, మహానాడు:**
అఖండ గోదావరికి బ్యారేజ్ నిర్మించిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కొనియాడారు. గోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాలు కానవస్తామన్నారు. బుధవారం దవళేశ్వరం బ్యారేజీ దగ్గర సర్ అర్థర్ కాటన్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి కాటన్ స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాటన్ నడయాడిన గోదావరి ప్రాంతంలో జరిగిన సంఘటనను ప్రస్తావించారు. గోదావరి బ్యారేజ్ నిర్మాణం అనంతరం ఒక సత్ బ్రాహ్మణుడు సంధ్యావందనం చేస్తున్న సమయంలో కాటన్ దొర బ్రాహ్మణుడిని పలకరిం చారు. గోదావరికి బ్యారేజ్ నిర్మించిన కారణంగానే మేం నిత్యం పూజావందనాలు గోదావరి తీరంలో చేసుకునేందుకు వీలుగా ఉందని బ్రాహ్మణుడు సమాధానం చెప్పారని గుర్తు చేశారు. సర్ ఆర్థర్ కాటన్ నిజమైన ప్రాతఃస్మరణీయుడని కీర్తించారు. అటువంటి మహనీయుడి జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# నరరూప రాక్షసులు వైసీపీ నేతలు: లోకేష్

**అమరావతి:** ఓటమి భయంతో వైసీపీ నేతలు నరరూప రాక్షసులుగా మారారని టీడీపీ నేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. టీడీపీకి ఓటు వేశారనే అనుమానంతో తిరుపతి జిల్లాలోని పెళ్లకూరుమిట్టకు చెందిన మహిళపై గర్భిణి అని చూడకుండా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నచ్చినట్లు ఓటు వేసే స్వేచ్ఛ లేకుండా చేసిన వైసీపీకి పతనం ఖాయమన్నారు గర్భిణికి మెరుగైన వైద్యం అందించి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



## బస్సు ప్రమాద ఘటనపై
# సీఎం దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సంతాపం
- వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని వెల్లడి

**అమరావతి,మహానాడు:**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిలకలూరిపేట సమీపంలోని పసుమర్రులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

## భూమా అఖిలప్రియ
# బాడీగార్డుపై హత్యాయత్నం

**నంద్యాల, మహానాడు:**
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాడీగార్డ్ నిఖిల్‌పై హత్యాయత్నం జరిగింది. మంగళవారం



అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటు చేసుకుంది. అఖిలప్రియ ఇంటి ముందు నిఖిల్ నిలుచుని ఉండగా కారుతో దుండగులు ఆయనను ఢీకొట్టారు. అనంతరం ముగ్గురు వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేశారు. నిఖిల్ వారి నుంచి తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి వెళ్లిపోయారు. తీవ్రగాయాలతో ఉన్న అతడిని నంద్యాలలోని ఆస్పత్రికి తరలించారు. గతంలో నంద్యాలలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డిపై నిఖిల్ దాడి చేశాడు. ఈ నేపథ్యంలోనే ఆయన వర్గీయులు తిరిగి దాడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నేతల ఇళ్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బొత్సా... ఓడితే తప్పుకుంటావా?

- కూటమికి 130 సీట్లు ఖాయం
- టీడీపీ నేత బుద్దా వెంకన్న

**విజయవాడ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులు కూటమికే ఓట్లు వేశారు. 2019లో జగన్‌ను గెలిపించడానికి జనాలు ఎలా క్యూ కట్టారో ఈ ఎన్నికల్లో కూటమిని గెలిపించడానికి క్యూ కట్టారని, 130 స్థానాలలో గెలుపు ఖాయమని టీడీపీ నేత బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. ఎంసీపీ(మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్) మహా కూటమి సూపర్ సక్సెస్ అయిందన్నారు. 2019లో 79 శాతం పోల్కెతే ఇప్పుడు 86 శాతం ఓట్లు పోలయ్యాయి. జగన్‌ను ఓడిరచడానికి బెంగళూరు, తెలంగాణ, కర్ణాటక నుంచి ఓటర్లు వచ్చారు. ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు 4వసారి ముఖ్యమంత్రిగా అమరావతిలో ప్రమాణస్వీకారం చేయబోతున్నారని స్పష్టం చేశారు. బొత్స సత్యనారాయణ, సతీమణి ఇద్దరూ ఓడిపోతున్నారు. ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటావా అని ప్రశ్నించారు. జగన్ మళ్లీ సీఎం అవుతారని మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. 151 సీట్లు గెలిపిస్తే జగన్ ప్రజలకు ఏం చేశాడని ప్రశ్నించారు.





# పోలీసుల కాళ్లు మొక్కిన రైతులు

- వడ్లు తడుస్తున్నాయి..కొనాలని గోడు
- భువనగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా

**భువనగిరి:**
వడ్లు తడుస్తున్నాయి..దయచేసి కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనాలని భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఆకుతోటబావితండా గిరిజన రైతులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు తడిసిన ధాన్యం బస్తాలతో వచ్చి కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు పోలీసులు రాగానే వారి కాళ్లు మొక్కుతూ తమ సమస్యను వివరించారు. వడ్లు తడిసిపోతున్నాయని తెలిపారు.

# అచ్చంపేట ఘటనపై కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, మహానాడు:**
అచ్చంపేట ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదేనా మీ “ప్రేమ దుకాణం” రాహుల్‌గాంధీ ప్రత్యర్థులపై నిర్మొహమాటంగా దాడి



చేయడం, అధికార, పోలీసు దుర్వినియోగం చేయడం, దాడిలో భాగం కావడం సిగ్గుచేటు. తెలంగాణ డీజీపీ ఈ గూండాలపై కేసు బుక్ చేయకపోతే మేము మానవహక్కుల కమిషన్‌ను ఫిర్యాదు చేసి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

# మృతులకు పురందేశ్వరి సంతాపం

**చిలకలూరిపేట, మహానాడు:**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం ఈపూరివారిపాలెం వద్ద ఘోర రోడ్డుప్రమాదం లో ఆరుగురు మృతిచెందడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన గంజాం నుంచి ఓటు వేసి తిరిగి హైదరాబాద్‌కు ట్రావెల్ బస్సులో ప్రయాణీకులు బయలుదేరగా ఈపూరివారి పాలెం సమీపంలో ఆ బస్సును లారీ ఢీకొనడంతో ఆరుగురు దుర్మరణం పాల్కెన విషయం తెలిసిందే. ప్రమాద ఘటనపై దర్యాప్తు చేయాలని కోరారు.



# గెలిస్తే మోదీ అవినీతి పాఠశాల మూత: రాహుల్‌గాంధీ

**ఢిల్లీ:**
ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్ర విమర్శ లు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. భాజపా నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వ్యాఖ్యానించారు. “దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్సులోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. ధానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి? విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలి? అనే అంశాలను వివరిస్తారు” అని రాహుల్ ఆరోపించారు. అయితే కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందని వ్యాఖ్యా నించారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపా ను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒకవేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని స్పష్టం చేశారు.



5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, మే 2024

## పులివర్తి నానికి అమర్నాథ్‌రెడ్డి పరామర్శ



తిరుపతి, మహానాడు

వైసీపీ మూకల దాడిలో తీవ్రంగా గాయపడి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిని బుధవారం అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. దాడి ఘటనను ఖండిరచారు. డిపాజిట్లు కూడా రావని, ఓడిపోతారన్న భయంతో చెవిరెడ్డి కుమారుడు యూనివర్సిటీ ఆవరణలో పులివర్తి నాని, ఆయన సెక్యూరి టీ గార్డులపై దాడి చేయడం బాధాకరమన్నారు. ఈవీఎం మిషన్లను భారీ బందోబస్తు యూనివర్సిటీలకు తీసుకెళ్లే టప్పుడు ప్రతి వాహనాలు చెక్ చేస్తారు. కానీ చెవిరెడ్డి అనుచరులు వాహనంలో రాళ్లు, గొడ్డళ్లు, మారణాయుధాలు ఉన్నా ఎందుకు చెక్ చేసి లోపలికి పంపించారు. అంటే ఇందులో పోలీసులు హస్తం కూడా ఉందని మండిపడ్డారు. చేతన్కెతే గెలిచి చూపించాలని, ఇలా అందరిపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పద్ధతులు మార్చుకోవాలని, లేదంటే తగిన పరిహారం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఘటనకు కారకులను వదిలేసి పోలీసులు టీడీపీ కార్యకర్తలపై కేసులు కట్టడం సిగ్గుచేటన్నారు.

## మాచర్ల అల్లర్లకు సహకరిస్తున్న పోలీసుల గుర్తింపు

- ఎప్పటికప్పుడు పిన్నెల్లి అనుచరులకు సమాచారం
- కాల్ డేటాను విశ్లేషిస్తున్న ఉన్నతాధికారులు

మాచర్ల, మహానాడు:

మాచర్లలో పోలీసుల కదలికలు, డిపార్ట్‌మెంటల్ యాక్షన్‌ను ఎప్పటికప్పుడు పిన్నెల్లి మనుషులకు చేరవేసిన పలువురు కిందిస్థాయి సిబ్బందిని కాల్‌డేటా ఆధారంగా గుర్తించారు. అల్లర్ల నేపథ్యంలో మాచర్లలో ప్రత్యేకంగా పోలీసులు బలగాలను మోహరించి తనిఖీలు చేసే విషయాన్ని ముందుగా వైసీపీ నేతలకు చేరవేసిన ఏడుగురిని కాల్ డేటా ఆధారంగా పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. పోలీసుస్టేషన్‌లో ఉండే సహాయకులు, కిందిస్థాయి సిబ్బంది ద్వారా వైసీపీ నేతలు సమాచారం తెప్పించుకున్నారని తెలుసుకున్నారు. తనిఖీల సమయంలో వైసీపీ గూండాలు తప్పించుకునేందుకు ఎప్పటికప్పుడు వారు సమాచారం అందించి ఉంటారని భావిస్తున్నారు. వాట్సాప్ డేటా, చాటింగ్, ఫోన్ కాల్ డేటా ఎవరి



నుంచి ఎవరికి వెళ్లిందనే దానిపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. లోత్కైన విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

## రేవంత్ వ్యాఖ్యలపై హరీష్‌రావు ట్వీట్

- విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చావు
- ప్రతిపక్షాలు, ఉద్యోగులపై ఆరోపణలా?
- చిల్లర మాటలు ఆపాలని హితవు

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ విద్యుత్ ఉద్యోగులపై సీఎం రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎక్స్(ట్విటర్) వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావు ఖండిరచారు. కరెంట్ కోతల విషయంలో వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై అభాండాలు మోపడం సరి కాదని వ్యాఖ్యానించారు. ఆయన వైఖరి ఆడ లేక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుంది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల నిరంతరంగా విద్యుత్‌కు ఉద్యోగుల సహకా రంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించింది. కేవలం 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్పకూల్చింది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది. చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార



ఆరోపణలు చేస్తున్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేకపోవడం దురదృష్టకరం. చిల్లర మల్లర చేష్టలు మాని కేసీఆర్ ఇచ్చినట్లుగా 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిది. పాలనపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు.

## చింతమనేని కార్యాలయంలో సందడి

దెందులూరు, మహానాడు:

ఐదేళ్లు అవినీతి, అక్రమాలు, ప్రశ్నిస్తే దాడులే లక్ష్యంగా సాగిన వైసీపీ పాలనలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న వారు కూటమి గెలుస్తుందన్న వార్తలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దుగ్గిరాలలోని చింతమనేని కార్యాలయంలో బుధవారం ఉదయం పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు చింతమనేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. పోలింగ్‌లో దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి, పెదపాడు, దెందులూరు సహా ఏలూరు రూరల్ మండ లాల్లోని అన్ని గ్రామాల్లో ఓటర్లు తరలివచ్చి అండగా నిలిచారని వివరించారు. చింతమ నేని ప్రభాకర్ వారిని ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద కొడుకులా అండగా ఉంటానని తెలిపారు.



## పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్, మహానాడు:

ఖరీఫ్‌లో రాష్ట్రంలో దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగు ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేసిందని, దానికి సరిపడా బీజీఐఐ విత్తనాలను మే చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న పత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ 2023లో 45.17 లక్షలకు వచ్చిందని, అయినా ప్రపంచ మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశముందని దానికి తగ్గట్లు విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించా రు. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈసారి బీజీఐఐ(బోల్‌గార్డ్ ఐఐ) పత్తి విత్తన ప్యాకెట్ గరిష్ఠ ధరను రూ.864 నిర్ణయించిందని, ఏ డీలరైనా అంతకంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు.

విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టిస్తే ఏ కంపెనీని ఉపేక్షించ బోమని, విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు.

## పోలీసు నిఘాలో పల్నాడు ప్రాంతం

- జిల్లాలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయి
- మరికొన్ని రోజులు 144 సెక్షన్ కొనసాగింపు
- అల్లర్ల కారకులపై కేసులు నమోదు చేశాం
- ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి

నరసరావుపేట, మహానాడు:

మాచర్ల పట్టణంలోని మాచర్ల రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడారు. పోలింగ్ రోజు, తర్వాత రోజున జిల్లాలోని కొన్ని స్టేషన్ల పరిధిలో అవాంఛనీయ ఘటనలు జరిగా యి. పోలీసులు కారకులైన వారిని గుర్తించి కేసులు పెట్టారు. ఘటనలు పునరావృతం కాకుండా మాచర్ల, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, ఇతర ప్రాంతాలలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలను మోహరించాం. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించి కట్టుదిట్టంగా అమలు చేస్తూ పలు చోట్ల విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తు న్నాం. శాంతి భద్రతలకు సంబంధించి ఎక్కడా ఎటువంటి సమస్య ఉత్పన్నమవకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం. ప్రస్తుతం జిల్లాలో అన్ని చోట్ల ప్రశాంత వాతావర ణం నెలకొంది. పరిస్థితులు పోలీసుల అదుపులో ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులను అప్రమత్తం చేస్తున్నాం. ఇంకా కొన్నిరోజులు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఇప్పటివరకు మాచర్ల, నరసరావుపేట నియోజకవర్గాలలో జరిగిన అన్ని సంఘటనలకు




సంబంధించి కేసులు నమోదు చేశాం. వీటిపై విచారణ చేస్తాం. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తీవ్రమైన చర్యలు ఉంటాయి. ప్రజలు సమన్వయం పాటించి ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు.



## సీఎస్‌ను కలిసిన టీజీవో సంఘం

- డిమాండ్ల పరిష్కారానికి వినతి

హైదరాబాద్:

పెండిరగ్‌లో ఉన్న పలు డిమాండ్లను తీర్చడంతో పాటు ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో విధులు నిర్వహించిన అధికారులకు అందించే రెమ్యూనరేషన్‌లో వ్యత్యాసాలను తొలగించాలని కోరుతూ తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. పెండిరగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను అందించాలని అసోషియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, జాయింట్ సెక్రటరీ పరమేశ్వర్ రెడ్డి, ఎం.వి.రమణ, కిషన్, విజయలక్ష్మి నేతృత్వంలో ప్రతినిధి బృందం కోరింది.

### ప్రధాన డిమాండ్లు ఇవే...

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిం చాలి. ఉద్యోగులు, పెన్షనర్లతో సహా ప్రభుత్వం సమాన కాంట్రిబ్యూషన్‌తో కూడిన ఎంప్లా యీస్ హెల్త్ స్కీంను అమలు చేయాలి. పెండిరగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలి.

మే మాసంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు పదోన్నతులు పొందే విధంగా ఎన్నికల కమిషన్ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. 2018 నుంచి పెండిరగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీల జీవోను ఎత్తివేయాలి. ఆర్థిక శాఖలో పెండిరగ్‌లో ఉన్న ఉద్యోగుల అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి కేటాయించిన 144 మందిని తెలంగాణకు తిరిగి కేటాయించిన ఫైల్‌కు సంబంధించి ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవాలి. 12.5 శాతం హెచ్‌వోడీ ఉద్యోగులను సెక్రటేరి యట్ సర్వీసులలోకి తీసుకునే జీవోను అమలు చేయాలి.

317 జీవోకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి. కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు అదనపు కాడర్ స్ట్రెంత్‌ను మంజూరు చేయాలి. గోపనపల్లిలోని 101 ఎకరాల హౌస్ సైట్‌లకు చెందిన భూమిని అలియనేషన్ చేయాలి. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శతం హెచ్‌ఆర్‌ఏ వర్తింపచేయాలి.

ఐఆర్‌ను 5 శాతం నుంచి 20 శాతానికి పెంచాలి.

## ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో ఆరుగురి మృతి

- పల్నాడు జిల్లా పసుమర్రి సమీపంలో ఘటన
- కుటుంబాలను ఆదుకోవాలని చంద్రబాబు వినతి

చిలకలూరిపేట, మహానాడు:

పల్నాడు జిల్లా పసుమర్రి సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో ఆరుగురు మృతిచెందగా పలువురికి గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ఎన్నికల సందర్భంగా ఓట్లు వేసేందుకు వచ్చి తిరుగుప్రయాణంలో వారంతా ట్రావెల్స్ బస్సులో వెళుతుండగా జర్నీ సినిమా తరహాలో టిప్పర్ ఢీకొంది. దాంతో బస్సులో మంట లు చెలరేగాయి. ప్రయాణికులు ఆర్తనాదాలతో బయటకు దూకారు. అయితే ఐదుగురు ప్రయాణికులు మంటల్లో ఆహుతి అయ్యారు. టిప్పర్ డ్రైవర్ మూర్తి కూడా మృతిచెం దాడు. చినగంజాం మండలంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రయాణికుల్లో మరికొందరు గాయపడగా చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు.



### చంద్రబాబు దిగ్భ్రాంతి

పల్నాడు జిల్లా పసుమర్రి సమీపంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు, టిప్పర్ ఢీకొని చిన్నగం జాంకు చెందిన ఆరుగురు మృతిచెందటంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిం చాలని కోరారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. బాధితులను ప్రభు త్వం



ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### మెరుగైన వైద్యం అందించాలి: లోకేష్

పల్నాడు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడటం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చిలకలూరిపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని నారా లోకేష్ కోరారు.

## వైసీపీ అభ్యర్థుల హౌస్ అరెస్ట్

పల్నాడు జిల్లా, మహానాడు:

పల్నాడు జిల్లాలో అల్లర్ల నేపథ్యంలో గురజాల వైసీపీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి, మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావు పేట అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పల్నాడులో శాంతి భద్రతలు అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో భాగంగా హౌస్ అరెస్టులు చేశామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ కొనసాగుతుందని వివరించారు.

6
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, మే 2024



## రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై రేవంత్ సమీక్ష

- కోడ్ ముగిసే లోపు నిధుల సమీకరణకు ఆదేశం
- అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్‌తో సర్దుబాటు
- ఇతర రాష్ట్రాల్లో అధ్యయనంపై సూచనలు

హైదరాబాద్, మహానాడు:
రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిం దేనని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరించేందుకు ఉన్న వివిధ మార్గాలను అధికారులతో చర్చించారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధి విధానాలతో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

### ప్రత్యేక కార్పొరేషన్‌కు ఆదేశం

అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకున్నందున నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. రైతు రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని



అధికారులను సూచించారు.

### ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, దళారుల జోక్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు నుంచి పంటను కొని మిల్లింగ్ చేసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కల్లాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా వీల్కైనంత త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ముగ్గురు వైసీపీ అభ్యర్థుల హౌస్ అరెస్ట్

- పల్నాడు జిల్లాలో భారీగా బలగాలు
- అడుగడుగునా పోలీసులతో తనిఖీలు
- మూడు నియోజకవర్గాలపై నిఘా
- కొనసాగుతున్న 144 సెక్షన్

నరసరావుపేట, మహానాడు:
పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ కొనసాగుతోంది. పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులు, అల్లర్ల నేపథ్యంలో పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. కారంపూడి, కొత్త గణేషునిపాడులో హింసాత్మక ఘటనలు జరిగినందున బలగాలను మోహరించారు. జిల్లాలోని మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై పోలీసు ఉన్నతాధికారు లు ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తం 19 కంపెనీల బలగాలను మోహరించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాచర్లలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కూడా అక్కడే ఉన్నారు. మాచర్లలో అడుగడుగునా పోలీసులు జల్లెడ పట్టి తనిఖీలు చేస్తున్నారు. పట్టణంలోకి వచ్చే వారి వాహనాలను పరిశీలిస్తున్నారు.

జిల్లాలో వైసీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. గురజాలలో కాసు మహేశ్‌రెడ్డి, నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని హౌస్ అరెస్ట్ చేశా రు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ముగ్గురి కంటే ఎక్కువమంది గుమిగూడవద్దని ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. సామాన్యుల జీవనానికి ఆటం కాలు కలిగించబోమ న్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు కేసీఆర్ పిలుపు

- సన్న వడ్లకే రూ.500 బోనస్ అంట
- రైతులను మరోసారి మోసగించిన కాంగ్రెస్
- ఎన్నికలయ్యాక నాలుక మడతేశావా రేవంత్
- ముందు చెప్తే తుక్కుతుక్కు చేసేవాళ్లని వ్యాఖ్య

హైదరాబాద్, మహానాడు:
కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడం, దగా చేయడమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిరచారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు డబ్బాలో పడంగానే కాంగ్రెస్ వాళ్లకు



రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మడతేసి ఎప్పటి మాదిరిగానే నయ వంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసే వాళ్లని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతుల పక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి భరో సా కల్పించే దిశగా తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## చిన్న ఉద్యోగులపై ప్రతాపమా రేవంత

- వారికి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- విద్యుత్ వినియోగంపై శ్వేతపత్రం ప్రకటించాలి
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని అన్న సోయి లేకుండా విద్యుత్ శాఖకు చెందిన చిన్న స్థాయి ఉద్యోగులపై లేనిపోని అభాండాలు వేస్తూ వారి ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో లేని కరెంటు కోతలు ఇప్పుడే ఎందుకు వస్తున్నాయో స్పష్టత ఇవ్వకుండా చిన్న ఉద్యోగులపై బట్ట కాల్చి మీద వేయడం తప్పు అని ధ్వజమెత్తా రు. ప్రభుత్వ పెద్ద రేవంత్‌రెడ్డి చిన్న ఉద్యోగులను చిన్నచూపు చూడటం సామాజిక నేరం. నిరాధార అహంకార వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వారికి క్షమాపణలు చెప్పాలని కోరుతున్నాను. ఐదు నెలల్లోనే ప్రజలు జనరేటర్స్, ఇన్వర్టర్స్ ఎందుకు కొనుక్కోవాల్సిన దుస్థితి వచ్చిందో చెప్పాలి. అనేక ఇళ్లల్లో టీవీలు, ఫ్రిజ్‌లు, వ్యవసాయ మోటార్లు ఎందుకు కాలి పోతున్నాయో



చెప్పాలి. రేవంత్ ప్రభుత్వం కరెంటు విషయంలో శ్వేతపత్రం ప్రకటించాలి. ప్రస్తుతం తెలంగాణాలో అన్నిరకాల విద్యుత్ ఉత్పత్తి ఎంత? కొనుగోళ్లు ఎంత? వినియోగం ఎంత? అన్ని వివరాలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

## న్యూస్‌క్లిక్ కేసులో కేంద్రానికి ఎదురుదెబ్బ

- ఎడిటర్ ప్రబీర్ విడుదలకు సుప్రీంకోర్టు ఆదేశం

ఢల్లీ:
న్యూస్‌క్లిక్ కేసులో కేంద్రానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్తాను విడుదల చేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. ద

యూఏపీఏ కేసులో ప్రబీర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం చట్ట విరుద్ధమని కోర్టు పేర్కొంది. రిమాండ్ దరఖాస్తు కాపీని ప్రబీర్‌కు లేదా అతని లాయర్‌కు ఇవ్వలేదని కోర్టు ఎత్తి చూపింది.

బెయిల్ షరతులను ట్రయల్ కోర్టు నిర్ణయిస్తుంది. యూఏపీఏతో పాటు నేరపూరిత కుట్ర, మతపరమైన పోటీ ఆరోపణలపై ప్రబీర్‌ను 2023 అక్టోబర్ 3న ఢల్లీ పోలీసులు అరెస్టు చేశారు. రైతుల సమ్మె, పౌరసత్వ నిరసన వంటి ఘటనల్లో న్యూస్‌క్లిక్ వైఖరి కేంద్రానికి ఆగ్రహం తెప్పించింది.


## జగన్‌రెడ్డి ‘ప్లాన్ బీ’ స్కెచ్‌తో విధ్వంసం

- పోలింగ్ బూత్‌లకు ఓటర్లు రాకుండా చేసి గెలవాలని ప్లాన్
- ఫ్రస్టేషన్‌లో టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులు
- రాక్షస పాలనను తరిమికొట్టడానికి కదిలివచ్చిన ప్రజలు
- రాష్ట్రంలో పెనుమార్పునకు నాంది భారీ పోలింగ్ శాతం
- వైసీపీ నేతల విధ్వంసంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్నాం
- టీడీపీ నేతలు వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, దేవినేని

మంగళగిరి, మహానాడు:
మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో బుధవారం టీడీపీ నేతలు వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వం సం సృష్టించి ఓటర్లు బూత్‌లకు రాకుండా చేసి గెలవాలని జగన్ రెడ్డి ప్లాన్ చేశాడని కానీ ప్రజలు రాక్షస పాలనను తరిమికొట్టడానికి కంకణం కట్టుకున్నారన్నారు. ఓడిపోతున్నా మన్న ఫ్రస్టేషన్‌లో వైసీపీ నేతలు దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు.

### ప్లాన్ బీ విధ్వంసానికి తెర

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్‌కు ఓడిపోతున్నానని అర్థం అయింది. అందుకే ఫ్రస్టేషన్‌లో ప్లాన్ బీ ప్రవేశపెట్టాడు. పోలింగ్ బూత్‌లలో విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేశాడు. విధ్వంసం సృష్టిస్తున్న పిన్నెల్లి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయలేదు. కర్రలు, రాడ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూడటం దారుణం. వైసీపీ నేతలకు జీ హుజూర్ అనడం పోలీసు వ్యవస్థకే అవమానం. చెవిరెడ్డికి ఓటమి భయం పట్టుకుని దుర్మార్గానికి తెరలేపారు. పులవర్తి నానిని చంపడానికి ప్రయత్నం చేశారు. పేరు మాత్రమే పెద్దారెడ్డి..అతను బుద్ధిలేని రెడ్డి. డీఎస్పీ చైతన్య రాష్ట్రంలోనే పనికిమాలిన పోలీసు ఆఫీసర్. వచ్చి కారంపూడిలో 3 గంటల పాటు బీభత్సం సృష్టించారు. పిన్నెల్లి సోదరుడు వెంకట రామిరెడ్డి దీనికి నాయకత్వం వహించాడు. చంద్రగిరిలో పులపర్తి నానిపై హత్యాయత్నం చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి




అరాచకం చేస్తున్న పెద్దారెడ్డి చుట్టూ ఎస్కార్ట్‌లా తిరుగుతున్నాడు. విధ్వంసం చేస్తుంటే మెడపట్టి స్టేషన్‌లో వేయకుండా కాపలా కాయడం దారుణం. 25 నియోజకవర్గాల్లో వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించా రు. 119 సంఘటనలు జరిగాయి. దీనిపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తాం. మాచర్లకు వెళ్లి టీడీపీ నేతలకు భరోసా కల్పిస్తాం. ఇంకా కొంతమంది పోలీసులు జగన్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. వారు తీరు మార్చుకోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

### జైలుకు పోవడం ఖాయమని లండన్ పోతున్నాడు

మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఓడిపోతే శాశ్వతంగా జైలుకు పోవడం ఖాయమని భయపడుతున్నాడు. అందుకే టీడీపీకి ఓట్లు వేసిన గ్రామాలు, టీడీపీ కోసం పనిచేసిన వారిని టార్గెట్ చేశారు. మాచర్లలో జరిగిన దాడే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ముందుగానే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ నుంచి గూండాలు రౌడీలను తీసుకు ఇంటిపై దాడి చేశారు. జగన్ రెడ్డికి జైలు గుర్తుకు వస్తుంది. లండన్ పారిపోవడానికి సిద్ధం అయ్యాడు. అక్కడ కూర్చుని రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు. గతంలో కూడా లండన్‌లో ఉండి చంద్రబాబును అరెస్ట్ చేయించాడు. దీన్ని ప్రజలు గమనించాలి. సీఎస్ జవహర్ రెడ్డి వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడు. నాలుగు నెలల ముందు బటన్ నొక్కి ఎన్నికల ముందు డబ్బు విడుదల చేయాలని నానాయాగీ చేశారు. ఎన్నికల తరువాత విడుదల చేయకుండా వారి కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్లు దండుకోవాలని చూస్తున్నారు. అధికా రులు అప్రమత్తంగా ఉండాలని, జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాదన్న విషయాన్ని గుర్తుపెట్టు కోవాలని సూచించారు.

### సజ్జల డైరెక్షన్‌లో విధ్వంసకాండ

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సజ్జల డైరెక్షన్‌లో రాష్ట్రంలో విధ్వంస కాండ జరిగింది. పవిత్రమైన తిరుపతిలో పులవర్తి నానిపై హత్యాయత్నం చేశా రు. గన్‌మెన్ కాపాడకుంటే పులవర్తి నేడు ప్రాణాలతో ఉండే వారు కాదు. సమస్యాత్మక ప్రాంతాలు అని తెలిసినా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. తీసేసిన కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు తాడేపల్లి కొంపలో కూర్చుని ఆంజనే యులు, రానాలాంటి అధికారులు సజ్జల, జగన్ రెడ్డిల డైరెక్షన్‌లలో అమాయకులైన కార్యకర్తలను బలిచేస్తున్నారు. చెవిరెడ్డి ఒంగోలులో కూర్చుని కొడుకుతో పులవర్తి నానిపై దాడిచేయించాడు. పోలీసులను సమస్యాత్మక ప్రాంతాలకు పంపించి ఇటువంటి అరా చక ఘటనలు జరగకుండా నియంత్రించాలి. ఈ ఘటనలపై గవర్నర్ కలిసి ఫిర్యాదు చేస్తాం. బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తామని తెలిపారు.

### పోలీసుల తీరు బాధాకరం

నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధిపై టీడీపీ దృష్టిసారిస్తుందని ప్రజలు భావించారు. అందుకోసం భారీగా ఓట్లు వేసి పోలింగ్ శాతాన్ని పెంచారు. కానీ అభివృద్ధితో పాటు వ్యవస్థలను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఏపీలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది. రాష్ట్రంలో 14 నియోజకవర్గాలు సమస్యాత్మక నియోజకవర్గాలని ముందే గుర్తిం చారు. అందులో నాలుగు నియోజకవర్గాలు పల్నాడులో ఉన్నాయి. గత ఐదేళ్లు డీజీపీ అనే వ్యక్తి తన పదవిలో ఉన్నాడే కానీ పనిచేయలేదు. ఆ పని అంతా వైసీపీ సలహాదారు లే చేశారు. ఎస్పీ ఫోన్ చేసి చెప్పి నా కూడా కింద అధికారులు స్పందించడంలేదు. సీఐలు, ఎస్సైలు ఎవరూ పట్టించుకోలేదు. గురజాల నియోజకవర్గం మాదెన్నపాడులో వ్యక్తిని దారుణంగా చంపారు. ఇప్పటికైనా దాడులపై ఉక్కుపాదంతో అణిచివేయాలి. టీడీపీ నేతలు విధ్వంసానికి దూరంగా ఉండాలి.

### అనిల్‌కుమార్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు

బీసీ నేత జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో అనిల్‌కుమార్ యాదవ్ విధ్వంస రాజకీయానికి తెరలేపాడు. గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. జగన్ రెడ్డి అవినీతి అక్రమాలు, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. శాశ్వతంగా ముఖ్య మంత్రిగా ఉండాలన్న జగన్ కల కలగానే మిగిలిపోతుంది. పోలీసు వ్యవస్థలో ప్రక్షాళన జరగాలి. వైసీపీకి తొత్తులుగా మారి రాష్ట్రంలో రక్తపాతం జరుగుతున్న పట్టించుకోని పోలీసులను మార్చాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవాలి.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, మే 2024

# మతం పిలిచింది

(మొదటిపేజీ తరువాయి..)

ఆదేశాలు కారణమయింది. శుక్రవారం నాటి ప్రార్థనల్లో ముస్లిం మత పెద్దలు, ఆమేరకు టీడీపీకి ఓటు వేయాలని ఆదేశించినట్లు చెబుతున్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండి, బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ.. ముస్లిం సంక్షేమం కొనసాగిన వైనాన్ని ముస్లిం మత పెద్దలు గుర్తు చేశారు. విజయవాడ వెస్ట్ వంటి నియోజకవర్గాల్లో సైతం ముస్లింలు బీజేపీకి పనిచేయడం ఈసారి కనిపించిన భిన్నమైన దృశ్యం.

కాగా పోలింగుకు కొద్దిరోజులు ముందే ఢిల్లీ నుంచి వచ్చిన ముస్లిం జాతీయ సంస్థల ప్రతినిధులు.. టీడీపీ అధినేత చంద్రబాబును కలసి, తమ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనితో ట్కవె సీపీ ముస్లిం ఓటు బ్యాంకు గండిపడినట్లయిందని, రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఇక తెలంగాణలో కూడా ముస్లిం మత పెద్దలు.. శుక్రవారం నాటి ప్రార్థనల సమయంలో, బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పిలుపునివ్వడం గమనార్హం. మోదీ మళ్లీ ప్రధాని అయితే ముస్లిం హక్కులకు రక్షణ ఉండని మత పెద్దలు స్పష్టం చేశారు. అదేవిధంగా చర్చిలలో సైతం, క్రైస్తవ మత పెద్దలు కాంగ్రెస్‌కు ఓటు వేయమని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో, దానిని అరికట్టాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందని బలంగా నొక్కి చెప్పడం విశేషం. అటు మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సైతం.. ఈసారి ముస్లింలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, బహిరంగంగానే చెప్పడం ప్రస్తావనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా పనిచేసిన మజ్లిస్.. ఈసారి కాంగ్రెస్‌కు పనిచేయడం విశేషం.

ఎంపిపెల్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. ఈ పరిణామాలతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మైనారిటీ ఓటు బ్యాంకు, భారీ స్థాయిలో గండిపడింది. గత ఎన్నికల వరకూ తెలంగాణలో పాతబస్తీ మినహా, అన్ని నియోజకవర్గాల్లోనూ ముస్లిం-క్రైస్తవులు బీఆర్ఎస్‌కే ఓటు వేసిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముస్లిం-క్రైస్తవులు గంపగుత్తగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ఫలితంగా, ఆ పార్టీ గ్రేటర్‌లో అత్యధిక స్థానాలు సాధించింది.

ఇప్పుడు ఒక్క సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోనే ముస్లిం -క్రైస్తవుల ఓట్లు నాలుగులక్షల వరకూ ఉన్న నేపథ్యంలో, వారంతా కాంగ్రెస్‌కే జైకొట్టారు. దీన్నిబట్టి మైనారిటీ ఓటు బ్యాంకు, ఫలితాల్లో తీవ్ర ప్రభావం చూపుతుందని స్పష్టమవుతోంది. ఏదేమైనా మత సంస్థల పిలుపు పుణ్యాన.. అటు ఏపీలో వైసీపీ, ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ మైనారిటీ ఓటు బ్యాంకుకు భారీగా చిల్లుపడినట్లు కనిపిస్తోంది.

## ఏపీలో జగన్‌దే గెలుపు

**తెలంగాణలో కాంగ్రెస్‌కు వచ్చేది ఒక్కటే**

**నల్గొండలో మాత్రమే గెలుస్తున్నారు**

**నాగర్ కర్నూల్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, కరీంనగర్, ఖమ్మం, మెదక్, చేవెళ్లలో పక్కగా గెలుస్తున్నాం**

**సిరిసిల్లలో ఓటర్లకు ఒక్క రూపాయి కూడా పంచలేదు**

**మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో సీఎం, వైసీపీ అధినేత జగన్ గెలుస్తున్నాడని సమాచారం ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు మాత్రమే గెలిచే అవకాశం ఉందని అన్నారు. అది కూడా కేవలం నల్గొండ ఎంపీ స్థానాన్ని మాత్రమే కాంగ్రెస్ గెలుస్తుందన్నారు.

మీడియాతో చిట్‌చాట్ చేసిన కేటీఆర్ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే..

"కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు కరెక్ట్‌గా లే రు. నాగర్ కర్నూల్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, కరీంనగర్, ఖమ్మం, మెదక్, చేవెళ్లలో పక్కగా గెలుస్తున్నాం. పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ ఉంది. కేసీఆర్ రంగంలోకి దిగిన తర్వాత బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్, బీజేపీ భయపడ్డాయి. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు లాభం జరిగే అవకాశం ఉంది.

సిరిసిల్లలో వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాం. ఓటర్లకు ఒక్క రూపాయి కూడా పంచలేదు. కావాలంటే మీరు వెళ్లి సిరిసిల్లలో ఓటర్లను మైకులు పెట్టి అడగండి. సునీత మహేందర్ రెడ్డికి మల్కాజ్‌గిరికి ఏమన్నా సంబంధం ఉందా? ఆమె అక్కడ కాంగ్రెస్ కాండేట్ ఏంది?

బండి సంజయ్‌ని గెలిపించాలని అడ్రస్ లేనివారికి టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. వెలిచాల రాజేశ్వరరావు ఎవరు? నాగర్ కర్నూల్‌లో మా అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి, మిగతా ఇద్దరు అభ్యర్థులు సరితూగలేదు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు ప్రకటన తర్వాత పూర్తిగా సమీకరణాలు మారిపోయాయి. ఖమ్మంలో నామా నాగేశ్వర్ రావుని కమ్మ సామాజికవర్గం గెలిపించుకుంటున్నారు".

## అజ్ఞానమా? అమాయకత్వమా?

విజయ మెవరిదో .. ఓటమెవరిదో....
జూన్ 4 న తెలుస్తాది !
కానీ, ఓటింగ్ జరిగిన తీరు అద్భుతం !
ఉత్కంఠ రేపుతున్న తీరు మహాద్భుతం !!

ఏది ఏమైనా ....

ఒక్క ఎకరా కూడా సాగు లోకి తేని వ్యక్తికి ....



అతి ముఖ్యమైన ఒక్క పోలవరం ప్రాజెక్ట్ నైనా పూర్తి చేయించనీ వ్యక్తికి...
ఒక్క రాజధాని నైనా నిర్మించని వ్యక్తికి ..
అమరావతి రైతులనేక మంది ఆత్మ హత్యలకు ,అకాల మరణాలకు కారకుడైన వ్యక్తికి ....
ఒక్క కంపె నీ నైనా తెచ్చి పది మందికి ఉపాధి చూపించని వ్యక్తికి..
వందల కోట్లు పన్నులు కడుతూ,వేలాది మంది కి ఉపాధి చూపించే అమర రాజ బాటరీస్ లాంటి వాటిని కుల కక్ష తో తరిమి వేసిన అనాగరికునికి..
కుల కక్ష తో ఐ ఎ ఎస్, ఐ పీ ఎస్ ఆఫీసర్ల ను వేధించిన వ్యక్తికి .....,
ఒక్క సారైనా మెడ ఎత్తి మోడీ నీ ప్రత్యేక హెూదా గురించి అడగని వ్యక్తికి ....,
ఒక్క చెట్టు నైనా నాటకుండా వేలాది చెట్లను నరికి వేయించిన వ్యక్తికి ....,
ఒక్క సారైనా కోర్టు ముందు హాజరు కాకుండా ,పెత్తనం చెలాయిస్తూ దేశ దేశాలు తిరుగు తున్న వ్యక్తికి ...
సొంత కుటుంబంలోని వ్యక్తిని హత మార్చి న వారికి అండగా నిలిచిన వ్యక్తికి...,
ఒక దళిత డాక్టర్ మరణానికి కారకుడైన వ్యక్తికి ..
దళితుల్ని గుండు కొట్టించి , శవాలను డోర్ డెలివరీ చేసిన వారికి అండగా నిలిచిన వ్యక్తికి...
కోడెల ,అచ్చన్న , ఆర్ ఆర్ ఆర్ లాంటి వారినీ ప్రాణాంతక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి ...
వీర జవాన్ల మరణంలోకూడా .. కులం చూసి ప్రభుత్వ సహాయం చేసిన వ్యక్తికి ....,
ఒక్క మంచి బ్రాండ్ మందు నైనా లేకుండా చేసి,తప్పుడు లిక్కర్లు అత్యధిక రేట్లకు అమ్మించిన వ్యక్తికి ....
సొంత మీడియాకు వందలాది కోట్ల ప్రకటనలు జారీ చేసిన వ్యక్తికి ....
అసలు కుర్చీని వ్యాపారంగా మలచు కున్న వ్యక్తికి ....
40 శాతం కు పైగా ఓటర్లు బారులు తీరి నిలబడి ఓట్లు వేశారంటే ..
ఔరా. ...కాల మహిమ!
అసలు ఏ వర్గాల వారు నిజమైన భాధితులో ,వారే తండోప తండాలుగా ఓట్లు గుమ్మరించారంటే ......
అజ్ఞానమా ...?!
అమాయకత్వమా ....?!
డబ్బు ఆశా ...?!
ఆయా వర్గాల నాయకుల ,
మేధావుల కుటిల స్వార్థాలా..?!!
దట్టంగా వంట బట్టిన మత ,కుల గజ్జిలా ....? !
నిలువెల్లా నింపు కున్న కుల ద్వేషాలా ?!

ఇన్ని దుష్ట శక్తులు న్న సమూహాల్లో
అభివృద్ధి జరగాలంటే ఆంధ్ర లో జరిగే పనేనా ?!

ఇక మనం ...
మరల బ్రిటిష్ వాడే సమర్థుడని సర్ ఆర్థర్ కాటన్ పుట్టిన రోజు న భావించు కోవటం తప్పు అవుతుందా ?!

- జి. వి.రామ్ ప్రసాద్,
విజయవాడ

## పిల్లలను ఏసీ గదిలో పడుకోపెట్టకండి

ఎండలు ఎక్కువగా ఉన్నాయని పిల్లలను ఏసీ గదిలో పడుకోబెట్టకూడదు. ఈ కాలంలో చాలా మంది వేసవి వస్తే చాలు ఏసీని ఆఫ్ చేయరు. శిశువులను కూడా ఏసీ గదుల్లో పడుకోబెడతారు. ఇది చాలా ప్రమాదకరం.

ప్రస్తుతం వేసవి కాలం కొనసాగుతోంది. దీంతో చాలా మంది తమ ఇళ్లలో ఏసీని ఎక్కువగా వాడడం చేస్తుంటారు. భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. దీనితో ఏసీని వాడడం చాలా మంది ఇళ్లలో ఆనవాయితీగా వస్తోంది. అయితే చిన్న పిల్లలకు ఏసీ వల్ల మేలు కంటే చెడే ఎక్కువ జరుగుతుంది.

### రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం

అయితే నిత్యం ఏసీని వాడటం వల్ల పిల్లల శారీరక ఎదుగుదల తగ్గుతుంది. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే శిశువు చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. AC నిరంతరం చల్లని, పొడి గాలిని విడుదల చేస్తుంది. ఇది పిల్లలలో దురద చర్మాన్ని కలిగిస్తుంది. ఇది కాకుండా ఆ చల్లని గాలి పిల్లల ముక్కు, గొంతుపై ప్రభావం



చూపుతుంది. ఇది వారి శ్వాసకోశ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

### గాలిలో తేమను తగ్గిస్తుంది

సాధారణంగా AC గాలిని శుభ్రపరుస్తుంది. అయితే ఇది గాలిలో తేమను తగ్గిస్తుందని గుర్తుంచుకోవాలి. దీని నుండి వచ్చే పొడి గాలి శ్వాసకోశ వ్యవస్థను చికాకుపెడుతుంది. ముఖ్యంగా ఇప్పటికే ఉబ్బసం లేదా శ్వాస సమస్యలు ఉన్న పిల్లలకు, పొడి గాలి వారి నాసికాపై ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల పిల్లల శరీరంలోకి దుమ్ము, బాక్టీరియా సులభంగా చేరుతాయి.

### ఎదుగుదలపై ప్రభావం

శిశువులకు చల్లని వాతావరణం అవసరం లేదు. ఎందుకంటే వారి పెరుగుదలకు సమతుల్య ఉష్ణోగ్రత చాలా అవసరం. పిల్లలు అతి శీతల వాతావరణానికి గురైనట్లయితే, అది వారి శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. ఫలితంగా వాతావరణ మార్పులతో ముందుగానే జలుబు చేసే ప్రమాదాన్ని పెంచుతాయి. అంతే కాకుండా చల్లని వాతావరణంలో పిల్లల శరీర పనితీరు కొద్దికొద్దిగా తగ్గడం మొదలవుతుంది. దీని



వల్ల పిల్లల శారీరక ఎదుగుదల బాగా దెబ్బతింటుంది.

### గదిలో తేమ ఉండేలా చూసుకోండి

అంటే ఏసీ అస్సలు వాడకూడదని కాదు. వేసవి కాలంలో ఏసీని అవసరాన్ని బట్టి కొద్దిసేపు మాత్రమే ఉపయోగించండి. అలాగే AC ఉష్ణోగ్రత 24, 26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా, గది ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోకుండా ఉండేలా చూసుకోవాలి. గదిలో తేమను తగినంత మొత్తంలో ఉండేలా చేయాలి. గాలిలో తేమను నిర్వహించడం చాలా ముఖ్యం.

### సహజ గాలి అవసరం

సహజ గాలి వాతావరణం చిన్న పిల్లలకు చాలా మంచిది. గది కిటికీలను వీలైనంత వరకు తెరిచి ఉంచండి. అదేవిధంగా, పిల్లలను క్రమం తప్పకుండా ఉదయం సూర్యరశ్మికి తీసుకెళ్లండి. ఇది వారి ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఏసీ వాడేటపుడు చాలా జాగ్రత్తగా ఉండండి. పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ఎందుకంటే, చిన్నపాటి అజాగ్రత్త కూడా మీ పిల్లల ఆరోగ్యాన్ని బాగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.

వేసవిలో ఇంట్లోకి సహజంగా గాలి వచ్చేలా చేయండి. ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు చిట్కాలు పాటించండి. రాత్రిపూట కిటికీలను తెరిచి ఉంచండి. ఉదయంపూట తెరిచినా కర్టెన్లు ఉపయోగించండి. వేసవిలో ఫ్రిజ్ నీటిని కాకుండా కుండలో పెట్టిన నీటిని తాగండి. అవి కూడా చల్లగానే ఉంటాయి. ఫ్రిజ్ నీరు ఆరోగ్యానికి మంచివి కావు.

- రాజశేఖర్

## ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని ఎలా నమ్మాలి?

**రాజకీయ కక్షతో బడుగు బలహీన వర్గాలపై దాడులు**

**రిగ్గింగ్ చేయాలనే ఆలోచనతో దాడులకు తెగబడ్డారు**

**ఈసీ వైఫల్యం కారణంగానే పల్నాడులో గొడవలు**

**వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి**



విజయవాడ,మహానాడు: ఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరించిందని, టీడీపీ దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, అసాంఘిక శక్తులు రాజకీయ కక్షతో దాడులు, హింసాకాండ కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు.

రాజకీయ కక్షతో బడుగు బలహీన వర్గాలపై దాడులకు చేశారు. ఈసీ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. పోలింగ్ సమయంలో టీడీపీ గూండాలు ఎక్కడికక్కడ తెగబడ్డారు.పోలింగ్ సజావుగా జరగకూడదని టీడీపీ దాడులు చేసింది. టీడీపీ దాడులపై డీజీపీకి, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని సజ్జల చెప్పారు. రిగ్గింగ్ చేయాలనే ఆలోచనతో దాడులకు తెగబడ్డారు. కూటమి నేతలు చెప్పినచోటే పోలీసు అధికారులను మార్చారు. ఈసీ నియమించిన పోలీస్ అధికారులకు రాష్ట్రంపై అవగాహన లేదు.

టీడీపీ నేతలు ఇచ్చి పార్టీకి పోలీస్ అబ్జర్వర్ హాజరయ్యారు. పోలింగ్‌కు ముందే పోలీస్ ఉన్నతాధికారులను మార్చేశారు. ఎక్కడైతే పోలీస్ అధికారులను మార్చారో అక్కడే హింస జరిగింది. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని ఎలా నమ్మాలని సజ్జల ప్రశ్నించారు. పోలింగ్ రోజు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులు మాత్రం యథేచ్ఛగా తిరిగారు. గురజాలలో ఓ గుడిలో తలదాచుకున్న దళితులపై దాడులు చేశారు.

ఈసీ వైఫల్యం కారణంగానే పల్నాడులో గొడవలు జరిగాయి. వీటన్నిటికి ఎన్నికల కమిషనే బాధ్యత తీసుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. "ఎన్నికల సంఘం విధుల్లో కూడా టీడీపీ దూరింది. పురందేశ్వరి ఎవరిపై ఫిర్యాదు చేశారో వారిని బదిలీ చేశారు. వారు కోరిన అధికారులను వేశారు. మొత్తం 29 మంది అధికారులను ఉన్నట్టుండి ట్రాన్సఫర్ చేశారు. విష్ణువర్ధనరావు అనే రిటైర్డ్ ఆఫీసర్ ఇచ్చిన విందుకు పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా వెళ్లారు. విష్ణువర్ధన్ రావు టీడీపీ నేత సుజనాచౌదరికి దగ్గరి మనిషి. అలాంటి వ్యక్తి ఇచ్చిన విందుకు పోలీసు అబ్జర్వర్ వెళ్లితే ఇక ఎన్నికలు ప్రశాంతంగా ఎలా జరుగుతాయి?

టీడీపీ ఆఫీసులో రూపు దిద్దుకున్న ప్లాన్ ని దీపక్ మిశ్రా ద్వారా ఈసీ అమలు చేసింది. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ అధికారులు అందరినీ వరుసపెట్టి ట్రాన్సఫర్ చేశారు. ఎవరిపై ఫిర్యాదు వచ్చినా విచారణ చేయకుండానే వెంటనే ట్రాన్సఫర్ చేశారు. ప్రకాశం, పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో అధికారులను మార్చారు. అక్కడే ఎక్కువ హింస చెలరేగిందని సజ్జల ధ్వజమెత్తారు. జరుగుతున్న దాడులన్నీ ఒన్ సైడే జరుగుతున్నాయి.

మంత్రి అంబటి రాంబాబును అన్యాయంగా హౌస్ అరెస్టు చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కుటుంబంపై దాడులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. వెంటనే పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రాని వెంటనే వెనక్కు పిలవాలి. ఎన్నికల కమిషన్ త్వరగా స్పందించి శాంతిభద్రతలను పరిరక్షించాలి. సంక్షేమ పథకాల నిధులను కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు చేసేందుకు కూడా టీడీపీ కుట్రలు పన్నుతోంది. కచ్చితంగా రెండోసారి జగన్ పాలన రాబోతోందని సజ్జల చెప్పారు.

సీఎస్, డీజీపీని కేంద్ర ఎన్నికల సంఘం పిలిపించటం అసాధారణం. పోలింగ్ తర్వాత కూడా పరిపాలన జరగకుండా చేయటం ఏంటి? వీటన్నిటిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. పురందేశ్వరి ఇచ్చిన లేఖల ప్రకారం ఈసీ పనిచేయటంపై సీఈసీకి ఫిర్యాదు చేస్తాం. పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాని నియమించటం వెనుక కుట్ర ఉంది. లేకపోతే రిటైర్డ్ ఆఫీసర్‌ని పోలీసు అబ్జర్వర్‌గా నియమించటం ఏంటి? ఉద్యోగంలో ఉన్న ఆఫీసర్‌ని నియమిస్తే బాధ్యతతో వ్యవహరిస్తారు. రిటైర్డ్ అధికారిని నియమిస్తే బాధ్యత ఏం ఉంటుందని సజ్జల ప్రశ్నించారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ గురువారం 16, మే 2024



## థియోటర్లకు ‘తాళం’

రాష్ట్రంలో సినిమా థియోటర్లకు తాళాలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలతో పాటుగా ఓవైపు ఐపీఎల్ సాగుతుండటం, వచ్చేనెల 2 నుంచి మినీ వరల్డ్కప్ మొదలుకానుండటంతో సినిమాలకు వెళ్లే ప్రేక్షకులు కరువయ్యారు. దీంతో చాలా సినిమా థియోటర్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియోటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో పది రోజుల పాటు థియోటర్లను మూసేస్తున్నట్లు అత్యవసర ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అక్యుపెన్సీ తక్కువ ఉండటం, నిర్వహణ ఖర్చులు పెరుగడంతో సింగిల్ స్క్రీన్ థియోటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి వచ్చే పది రోజులు సింగిల్ స్క్రీన్ థియోటర్లలో ఎలాంటి షోలు వేయవద్దని థియోటర్స్ అసోషియేషన్ నిర్ణయం తీసుకున్నది. ఎన్నికలతో పాటుగా ఐపీఎల్ ప్రభావంతో పెద్ద సినిమాలు విడుదల కావడం లేదు. చిన్న చిన్న సినిమాలు వచ్చినా.. వాటిని ప్రేక్షకులు ఆదరించడం లేదు. దీంతో సినిమా హాళ్లలో నిజంగానే ఈగలు కొట్టుకునే పరిస్థితులు దాపురించాయి. కొంత పెద్ద నగరాలతో పోలిస్తే.. ఇది చిన్న పట్టణాలు, మండలాల్లో మరింత ప్రభావం చూపించాయి. ఫలితంగా పది రోజులు థియోటర్లకు తాళాలు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎల్లుండి నుంచి రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియోటర్లలో సినిమాలు ఆడవు.



## ‘డబుల్ ఇస్మార్ట్’ దిమాకికిరికిరి’ టీజర్ విడుదల

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాధ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్‌తో అలరించ బోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా ‘డబుల్ ఇస్మార్ట్’ చిత్రం ప్రీక్వెల్‌కు రెట్టింపు మ్యాడ్ నెస్ గా ఉండబోతోంది. డైనమిక్ స్టార్ రామ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ‘డబుల్ ఇస్మార్ట్’ దిమాకికిరికిరి టీజర్ విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఒక ల్యాబ్‌లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్‌గా అదరగొట్టారు. అతను కిరాక్ అమ్మాయిలతో ఫ్లర్ట్ చేస్తాడు, ఖతర్నాక్ బీట్ కోసం అడుగులు వేస్తాడు. కావ్యా థాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్ బుల్ గా పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. క్లైమాక్స్ అద్భుతంగా వుంది. ఇస్మార్ట్ శంకర్ మాదిరిగానే, డబుల్ ఇస్మార్ట్ కూడా స్పిర్చువల్ టచ్ కూడిన మ్యాసీవ్, యాక్షన్-ప్యాక్డ్ క్లైమాక్స్ సీక్వెన్స్ లు ఉండబోతున్నాయి. అద్భుత శివలింగం, క్లైమాక్స్ ఫైట్ జరిగే భారీ జనసమూహం గూస్‌బంప్‌లను తెప్పించింది. టీజర్ ఖచ్చితంగా డబుల్ ఇంపాక్ట్‌తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్ ని రగిల్చింది. ప్రేక్షకులకు డబుల్ డోస్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ ఉల్లాసాన్ని ఆస్వాదించారు. పూరి జగన్నాధ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ , యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. యూనిక్ హైదరాబాదీ యాసలోని వన్-లైనర్లు ఆద్యంతం అలరించాయి.

అతని టేకింగ్ చాలా స్టైలిష్‌గా ఉంది. కంటెంట్ డబుల్ యాక్షన్, డబుల్ ఎనర్జీ ,డబుల్ ఫన్‌తో టైటిల్‌కు అనుగుణంగా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్‌ని రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అతని ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్క్రీన్ చరిష్మా ఎక్స్ ట్రార్డినరీ గా వుంది.

## “బడ్డీ” ఫస్ట్ లిరికల్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ “బడ్డీ”. గాయత్రి భరద్వాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహా జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. “బడ్డీ” సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ‘ఆ పిల్ల కనులే..’ రిలీజ్ చేశారు. హిప్ హాప్ తమిళ ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించగా హిప్ హాప్ తమిళ తో కలిసి సంజిత్ హెగ్డే, ఐరా, విష్ణు ప్రియ రవి పాడారు. ‘ఆ పిల్ల కనులే,



చూశాక తననే ఊహల్లో ఎగిరే మైకంలో మునిగే , మైకంలో తేలే, మబ్బులు తాకే, ఇద్దరి కథ ఇక మొదలాయే, నింగి నేల కలిశాయో, ఊసులేవో పలికాయో..’ అంటూ మంచి రొమాంటిక్ నెంబర్ గా సాగుతుందీ పాట. చిత్రీకరణ పూర్తి చేసుకున్న “బడ్డీ” సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.



## కన్నడ బ్యూటీ ‘ఆకాంక్ష’

కన్నడ బ్యూటీ ఆకాంక్ష శర్మ ఈ ముద్దగుమ్మ గురించి తెలియని వారుండరు. ఈ అమ్మడు త్రివిక్రమ్ అనే సినిమాతో సౌత్ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటించిన ఆకాంక్ష హీరోయిన్‌గా ఇప్పుడిప్పుడే అవకాశాలు దక్కించుకుంటూ ఉంది. క్యాడ్‌బరీ, సంతూర్‌తో పాటు పలు కంపెనీల యాడ్‌లో నటించిన ఈమె మహేష్ బాబు, కార్తీ, వరుణ్ దావన్ వంటి స్టార్స్‌తో కలిసి కమర్షియల్స్‌లో కనిపించింది. మోడల్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈమె ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. సోషల్ మీడియాలో దాదాపుగా మిలియన్ మంది ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న ఆకాంక్ష శర్మ కు ముందు ముందు సౌత్ స్టార్స్ నుంచే కాకుండా బాలీవుడ్ స్టార్స్ నుంచి కూడా పిలుపు రావడం ఖాయం. హీరోయిన్ గా ఓ రేంజ్ లో బిజీ అవ్వడం ఖాయం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బ్లాక్ డ్రెస్‌లో అందాల ఆకాంక్ష క్లీ వేజ్ షో చేస్తే నెట్టింట షేర్ చేసిన ఈ పోటోలను ప్రేక్షకులు తెగ లైక్ చేస్తున్నారు.



## పింక్ బ్యూటీ

వాల్తేరు వీరయ్య చిత్రంలో ఐటెం సాంగ్‌తో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో, కమర్షియల్స్ యాడ్స్‌లో నటించి మెప్పించింది. మిస్ దివా యూనివర్స్ 2015 టైటిల్ ను గెలుచుకున్న నేపథ్యంలో మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ 2015 లో ఛాన్స్ సొంతం చేసుకోలేక పోయింది. అయితే సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అందాల ఆరబోత విషయంలో ఏమాత్రం తగ్గకుండా పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా మరోసారి నెట్టింట షేర్ చేసిన అందాల ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పింక్ డ్రెస్ లో విభిన్నమైన లుక్ తో చూపరులను కట్టిపడేస్తుంది. సాధారణంగా పింక్ లో ముద్దుగుమ్మలు మరింత అందంగా కనిపిస్తారు అంటారు. ఈ ఫోటోలను చూస్తూ ఉంటే నిజమే అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అహం ట్రైలర్‌కు అనూహ్య స్పందన

అహం ట్రైలర్‌కు అనూహ్య స్పందన

ఏటర్నిటీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్, మహేష్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మాతలుగా వస్తున్న విద్య వాసుల అహం మే 17న ఆహాలో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాకి మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. రాహుల్ విజయ్, శివాని వీరిద్దరూ విద్య వాసులుగా ఏ మాత్రం వారి అహాన్ని తగ్గించుకోకుండా ఎలా పెళ్ళైన కొత్త కాపురాన్ని లీడ్ చేస్తున్నారు, చివరికి ఆ ఈగోస్ నుండి ఎలా బయటకి వచ్చారు అనే కథతో, ఇంటరెస్టింగ్ టైటిల్ తో “విద్య వాసుల అహం” వివాహం అని క్రియేటివ్ గా వచ్చేలా టైటిల్ డిజైన్ చేశారు, కాప్షన్ కూడా లాంగ్ లాంగ్ ఈగో స్టోరీ అని కథలో క్యారక్టర్లకి తగట్టుగా పెట్టి మన ముందుకు వచ్చి, ట్రైలర్ విడుదల చేశారు, అనూహ్యమైన స్పందన లభించింది. రాహుల్, శివాని పెర్ఫ్మన్స్ అని అందరూ మెచ్చుకుంటున్నారు, సమ్మర్ లో మంచి రిలాక్సేషన్ ఇచ్చే సినిమాలా ఉంది అని, హాట్ సమ్మర్ లో కూల్ హిట్ అని నేటీజనులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయ సమహవేశంలో డైరెక్టర్ మనికాంత్ గెల్లి మాట్లాడుతూ: కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. వెంకీ స్క్రిప్ట్ రాయడం వలెనే నేను సినిమా చెయ్యగలిగాను, అందరికన్నా ఎక్కువ సపోర్ట్ నాకు కళ్యాణీ మాలిక్ గారు ఇచ్చారు, అయనే హీరోయిన్ ని సజెస్ట్ చేశారు, విష్ణు మూర్తి రోల్ కి అవసరాల శ్రీనివాస్ ని కూడా ఆయనే సజెస్ట్ చేశారు. ఈ సినిమాకి సోల్ మొత్తం మ్యూజిక్, కళ్యాణీ మాలిక్ గారు 4 పాటలని నాలుగు విధాలుగా కంపోస్ చేశారు. స్పెషల్లీ పెళ్లి తరవాత పాట నాకు చాలా ఇష్టం. నా డైరెక్షన్ డిపార్టుమెంటుకి థాంక్స్ అండి, నాదేముంది షూట్ చేసి వెళ్ళిపోతాను, మిగతా అన్ని వర్క్స్ వాళ్ళే చూసుకుంటారు. ఈ మే 17 న మీరు థియేటర్స్‌కి వెళ్ళాలిసిన అవసరం లేదు అండి, ఎటువంటి అహం లేకుండా మేమే మీ ఇంటికి వస్తున్నాం, ఆహా లో తప్పకుండా చూడండి.





## దక్షిణ ట్రైలర్ టెర్రిఫిక్‌గా ఉంది : డైరెక్టర్ బుచ్చి బాబు

మంత్ర, మంగళ సినిమాలతో తెలుగు చలన చిత్ర రంగం లొ లేడీ ఓరియెంటెడ్ మూవీస్ కి ఒక ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ మళ్ళీ “దక్షిణ “ మూవీ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు . కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్ నిర్మాణం లొ అశోక్ షిండే నిర్మాత గా కబాలి ఫేమ్ సాయి ధన్షిక కథనాయాకి గా మహాభారత్ మర్డర్స్ ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్య పాత్రలో నటించారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్ కు విశేష స్పందన లభించింది, లేటెస్ట్ గా ఈ మూవీ ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు విడుదల చేసారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ... ఈ మధ్య కాలం లొ నన్ను బయపెట్టిన ట్రైలర్ ఇదే అని మళ్ళీ తులసి రామ్‌గారు టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్‌ని దక్షిణ సినిమాతో ఇవ్వబోతున్నారు అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాతల తో పాటు చిత్ర బృందం పాల్గొన్నది. దక్షిణ సినిమా సీట్ ఎడ్జ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, నెక్స్ట్ ఏం జరుగుతుంది అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేవుతోందని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర నిర్మాత అశోక్ షిండే తెలిపారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144